తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గడ్డం నారరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

బుధవారం

24 అక్టోబర్ 2024

సంపుటి : 02

సంచిక : 130

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## సరిహద్దుల్లో శాంతి భద్రత

- సరిహద్దు గస్తీ ఇరు దేశాల మధ్య ముందడుగు
- బ్రిక్స్ సదస్సులో భారత్, చైనా చర్చలు
- జిన్‌పింగ్‌తో ప్రధాని మోడీ చర్చలు

మాస్కో,

రష్యాలోని కజన్‌లో జరుగుతోన్న బ్రిక్స్ దేశాల 16వ శిఖరాగ్ర సదస్సులో కీలక పరిణామం చోటుచేసుకుంది. భారత్ ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మధ్య

-మిగతా 2 లో



## నాంపల్లి కోర్టుకు హాజరైన కేటీఆర్

- తన పరువు ప్రతిష్టలకు భంగం కలిగిందని వెల్లడి
- కొండా సురేఖ ఆరోపణలపై వాంగ్మూలం

హైదరాబాద్,

పరువునష్టం దావా కేసులో మాజీ మంత్రి కేటీఆర్ నాంపల్లి కోర్టులో వాంగ్మూలం ఇచ్చారు. దాదాపు 20 నిమిషాల పాటు ఆయన స్టేట్‌మెంట్‌ను న్యాయస్థానం రికార్డు చేసింది. మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలతో తన పరువు ప్రతిష్టలు

-మిగతా 2 లో




## దూసుకొస్తున్న దావా తుఫాన్

### పలు రైళ్లు దారి మళ్లింపు

భువనేశ్వర్,

'దానా' తుపాను ప్రభావం నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే తాజాగా మరికొన్ని రైళ్లను రద్దు చేసింది. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని కొన్ని రైళ్లను దారి మళ్లిస్తున్నట్లు పేర్కొంది. 23, 24, 25, 26, 27, 29 తేదీల్లో పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ తుపాను నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లోని ముఖ్య కేంద్రాల్లో రైళ్ల రాకపోకల సమాచారం కోసం 17 నగరాలు/పట్టణాల్లో హెల్ప్‌లైన్ నంబర్లను ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు దాదాపు

-మిగతా 2 లో





## వయనాడ్ ప్రజలు తన కుటుంబ సభ్యులే

- వారికి సేవ చేసేందుకే ఇక్కడికి వచ్చా
- రాజకీయాల కోసం ఇక్కడి రాలేదు
- వయనాడ్ ర్యాలీలో ప్రియాంక వెల్లడి
- కాంగ్రెస్ అగ్రనేతల సమక్షంలో నామినేషన దాఖలు
- తనలాగే చెల్లిని ఆదరించాలని రాహుల్ పిలుపు
- కార్యక్రమంలో పాల్గొన్న సోనియా, ఖర్గే, రేవంత్, భట్టి

తిరువనంతపురం,

వయనాడ్ ప్రజలు తన కుటుంబ సభ్యులతో సమానమని కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. వయనాడ్ ఉప ఎన్నిక నేథ్యంలో ఇక్కడి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న ప్రియాంక గాంధీ బుధవారం తన నామినేషన్ దాఖలు చేశారు.

-మిగతా 2 లో



## తిరుమలలో టిక్కెట్ల దందా వ్యవహారం

- కలకలం రేపుతున్న దళారీల దందా

తిరుమల

తిరుమల వీఐపీ బ్రేక్ దర్శనం టికెట్ల దుర్వినియోగం తీవ్ర వివాదా స్పదమైంది. బ్లాక్‌లో వీఐపీ దర్శన టికెట్లు అమ్ముకుంటున్నారని ఇప్పటికే తీవ్ర విమర్శలు వ్యక్తమవు తున్నాయి.. ఇప్పటికే.. పలువురు ప్రజాప్రతినిధుల

-మిగతా 2 లో



## దీపావళి నుంచి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు

- ఉచిత ఇసుక సీనరేజ్, జీఎస్టీ ఛార్జీల రద్దు
- ఇసుక అక్రమంగా విక్రయిస్తే పిడి యాక్ట్
- కొరత ఉన్న ఐదు జిల్లాల్లో ఇసుక పాయింట్ల ఏర్పాటు
- విశాఖ శారదాపీఠం భూముల కేటాయింపు రద్దు
- ఆలయ కమిటీల్లో బ్రాహ్మణులు, నాయీ బ్రాహ్మణులకు చోటు
- ఎపి కేబినేట్ భేటీలో కీలక నిర్ణయాలు

అమరావతి,

దీపావళి నుంచి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చేందుకు ఎపి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. నగదు చెల్లించి సిలిండర్ కొనుగోలు చేస్తే.. 48 గంటల్లో తిరిగి అకౌంట్‌లో నగదు జమయ్యేలా చూడాలని నిర్ణయించారు. ఒకేసారి మూడు సిలిండర్లు తీసుకోకుండా ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ ఇవ్వాలని

-మిగతా 2 లో



## హైడ్రాపై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరణ

- నిబంధనల మేరకు చర్యలుండాలని ఆదేశం

హైదరాబాద్

మూసీ రివర్ బెడ్స్‌లో నిర్మాణాల కూల్చివేత, రిజర్వాయర్ల రక్షణకు ఏర్పాటైన హైడ్రా చర్యలను నిలుపుదల చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసేందుకు హైకోర్టు నిరాకరించింది. బాధితులకు నోటీసులు ఇచ్చాకే తదుపరి చర్యలు ఉండాలని ఆదేశించింది. సర్వే చేశాక అక్రమణలను గుర్తించాలనీ, ఆ తర్వాత ఆక్రమణదారులకు గడువుతో కూడిన నోటీసులు ఇచ్చాకే కూల్చివేత చర్యలుండాలంటూ ప్రజాశాంతి

-మిగతా 2 లో



## మూసీ సుందరీకరణ కాదు.. మురికిని నివారించండి

### పేదల ఇళ్లను కూల్చడం సరికాదు ఈటెల

హైదరాబాద్

మూసీ సుందరకీకరణ పేరుతో పేదలను తరిమి వేయవద్దని మల్కాజిగిరి భాజపా ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. పేదల ఇంటిని లాక్కోవడం సరికాదన్నారు. ముందు మూసీలో మురికి చేరకుండా చూడాలన్నారు. బుధవారం సాయంత్రం చైతన్యపురి డివిజన్ పరిధిలోని మూసీ నిర్వాసితులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారితో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈటల చేసిన పోరాటం వల్లే మా ఇళ్లు ఇప్పటికీ

-మిగతా 2 లో

## నీ తాటాకు చప్పళ్లకు భయపడే వాళ్లం కాదు

- నోటీసులకు నోటీసులతోనే సమాధానం ఇస్తున్నా
- నువ్వెంత సుద్దపూసో ..ప్రజలకు తెలుసు
- కేటీఆర్ నోటీసులపై బండి సంజయ్ ఘాటు సమాధానం



హైదరాబాద్,

లీగల్ నోటీసులతో భయపెట్టాలని చూస్తే ఇక్కడ భయపడే వారెవరూ లేరని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పంపిన లీగల్ నోటీసులపై ఆయన స్పందించారు. నన్ను రాజకీయంగా ఎదుర్కొనే దమ్ములేక లీగల్ నోటీసులు ఇవ్వడం చూస్తుంటే జాలేస్తోంది. తాటాకు చప్పళ్లకు

-మిగతా 2 లో

# వయనాడ్ ప్రజలు తన కుటుంబ సభ్యులే

(మొదటి తరువాయి)

అంతకుముందు భారీ ర్యాలీ నిర్వహించిన ప్రియాంక గాంధీ, అనంతరం జరిగిన బహిరంగ సభలో కాంగ్రెస్ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. తన కొత్త ప్రయాణాన్ని వయనాడ్‌లో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. తాను రాజకీయాల కోసం ఇక్కడకు రాలేదని, ప్రజల ఉజ్వల భవిష్యత్తు కోసం వయనాడ్ వచ్చినట్లు తెలిపారు. రాజకీయానికంటే ఈ దేశం ముఖ్యమన్నారు. సమానత్వం కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందన్నారు. తన సోదరుడు రాహుల్ గాంధీ దేశం మొత్తం తిరిగారని, ప్రజలను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు, వారి సమస్యలను తెలుసుకునేందుకు దేశ వ్యాప్తంగా పర్యటించినట్లు చెప్పారు. వయనాడ్ ప్రజలకు అండగా ఉండేందుకు తాను ఇక్కడకు వచ్చినట్లు తెలిపారు. ఇక్కడి ప్రజలతో కలిసి పోరాడేందుకు, వారి సమస్యల పరిష్కారానికి వయనాడ్‌కు వచ్చినట్లు తెలిపారు. వయనాడ్ ప్రజల తరపున ప్రాతినిధ్యం వహించేందుకు ఇక్కడకు వచ్చానన్నారు. రాహుల్ మాట్లాడుతూ..తనకులాగే వయనాడ్ నుంచి తన సోదరి ప్రియాంకగాంధీని ఆశీర్వదించాలన్నారు. వయనాడ్ నుంచి అధికారికంగా ఒకరు పార్లమెంట్‌కు ప్రాతినిధ్యం వహిస్తే.. మరొకరు అనధికారికంగా వయనాడ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తామన్నారు. ఇక్కడి ప్రజల కోసం తాను ఎప్పటికీ పోరాడుతూనే ఉంటానన్నారు. తన తల్లి ఇక్కడ ఉన్నారని, తండ్రి చనిపోయిన తర్వాత తన సోదరి ప్రియాంక గాంధీ అమ్మను చూసుకుంటున్నార్నారు. ప్రియాంక 17 ఏళ్ల వయసులో తండ్రిని కోల్పోయిందని, అయినప్పటికీ తమ తల్లికి తోడుగా నిలిచిందని రాహుల్ తెలిపారు. ప్రియాంకగాంధీ కుటుంబం కోసం ఎలాంటి త్యాగానికైనా సిద్ధమన్నారు.



వయనాడ్ ప్రజలే ప్రియాంక కుటుంబమన్నారు. ఆ కుటుంబం కోసం ఎలాంటి త్యాగానికైనా సిద్ధమన్నారు. వయనాడ్ ప్రజలకు తన సోదరిని అప్పగిస్తున్నానని, ప్రియాంక గాంధీని ఇక్కడి ప్రజలే రక్షించుకోవాలన్నారు. అనధికార ఎంపీగా తాను కూడా తరచూ వయనాడ్‌కు వస్తుంటానని రాహుల్ గాంధీ తెలిపారు. వయనాడ్ సభలో సోనియాగాంధీ, మల్లికార్జున్ ఖర్గేతో పాటు కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు కాంగ్రెస్ సీనియర్ నేతలు పాల్గొన్నారు. వయనాడ్ ఎంపీగా కాంగ్రెస్ నుంచి ప్రియాంక గాంధీ పోటీ చేస్తుండగా.. లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డిఎఫ్) నుంచి సీపీఐకి చెందిన సత్యన్ మొకేరి, బీజేపీ నుంచి నవ్య హరిదాస్ పోటీచేస్తున్నారు. బీజేపీ అభ్యర్థి నవ్య హరిదాస్ తన రాజకీయ అనుభవం ఆధారంగా ప్రియాంక గాంధీకి సవాలు విసిరారు. సింగపూర్, నెదర్లాండ్స్‌లో పనిచేసిన నవ్య కోజికోడ్ కౌన్సిలర్‌గా ఉన్నారు. కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానం నుంచి బరిలోకి దిగుతున్న ప్రియాంక గాంధీ నామినేషన్ దాఖలు చేయడానికి ముందు వయనాడ్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. నామినేషన్ దాఖలు కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్‌తో పాటు ఇతర సీనియర్ నేతలు పాల్గొనగా.. ర్యాలీలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. భారీ సంఖ్యలో హాజరైన కాంగ్రెస్ కార్యకర్తలకు, అభిమానులకు అభివాదం చేసుకుంటూ ప్రియాంక, రాహుల్ ముందుకుసాగారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ర్యాలీలో రాహుల్, ప్రియాంక ఉత్సాహంగా కనిపించారు. మధ్యలో కాంగ్రెస్ శ్రేణులకు రాహుల్ ఫ్లయింగ్ కిస్ ఇచ్చారు. అలాగే రాహుల్, ప్రియాంక తన ర్యాలీ దృశ్యాలను స్వయంగా ఫోన్‌లో చిత్రీకరించారు. ర్యాలీకి ముందు పార్టీ నాయకుల సమక్షంలో ప్రియాంక గాంధీ నామినేషన్ పత్రాలపై సంతకాలు చేశారు. ర్యాలీ తర్వాత పార్టీ కార్యకర్తలు, అభిమానుల ను ఉద్దేశించి ప్రియాంక గాంధీ ప్రసంగించారు. వయనాడ్ ప్రజలకు సేవ చేసేందుకు తాను ఇక్కడి నుంచి పోటీచేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీచేస్తున్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేస్తారని ప్రచారం జరిగినా ఆమె పోటీకి దూరంగా ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల తరపున ప్రచారం మాత్రమే నిర్వహించారు. వయనాడ్ లోక్‌సభ స్థానానికి ఉప ఎన్నిక నేపథ్యంలో ఆమె ఇక్కడి నుంచి పోటీచేస్తున్నారు.

# నాంపల్లి కోర్టుకు హాజరైన కేటీఆర్

(మొదటి తరువాయి)

దెబ్బతిన్నాయని, పబ్లిసిటీ కోసమే ఆమె ఇలాంటి వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు. కేటీఆర్ వెంట సాక్షులు దాసోజు శ్రవణ్, సత్యవతి రాథోడ్, బాల్కసుమన్, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి నాంపల్లి కోర్టుకు వచ్చారు. కేటీఆర్‌తో పాటు దాసోజు శ్రవణ్ వాంగ్మూలాలు నమోదు చేసిన నాంపల్లి కోర్టు.. మిగిలిన సాక్షుల వాంగ్మూలాలను ఈనెల 30న నమోదు చేయనుంది మంత్రి కొండా సురేఖ తన పరువు, ప్రతిష్ట దెబ్బ తీసే విధంగా మాట్లాడిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం నాంపల్లి కోర్టుకు తెలిపారు. తనపై నిరాధార ఆరోపణలు చేసిన మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని నాంపల్లి ప్రత్యేక కోర్టును ఈ సందర్భంగా కేటీఆర్ అభ్యర్థించారు. గత 18 ఏళ్లుగా రాజకీయ జీవితంలో తాను ఉన్నానన్నారు. అయితే ఆమె.. తన మాటలతో తానను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం నాంపల్లి కోర్టులో మాజీ మంత్రి కేటీఆర్‌పై మంత్రి కొండ సురేఖ చేసిన వ్యాఖ్యలపై విచారణ జరిగింది. అందులోభాగంగా కేటీఆర్ నాంపల్లి ప్రత్యేక కోర్టుకు హాజరయ్యారు. రాజకీయ కక్ష్య సాధింపు చర్యలో భాగంగానే ఆమె ఇలాంటి వాక్యాలు చేసిందని కేటీఆర్ ఆరోపించారు. సమాజంలో తనకు మంచి పేరు ప్రతిష్టలు ఉన్నాయని.. అయితే వాటిని దిగజార్చాలానే ఆమె ఈ తరహా వాఖ్యలు చేసిందని కోర్టుకు కేటీఆర్ విన్నవించారు. ఈ కేసుకు సంబంధించిన అన్ని ఆధారాలను సమర్పించినట్లు కోర్టుకు తెలిపారు. ఆ క్రమంలో యూట్యూబ్ లింక్స్‌తోపాటు పేపర్ స్టేట్‌మెంట్స్ సైతం కోర్టుకు ఇచ్చానని ఈ సందర్భంగా కేటీఆర్ చెప్పారు. ఈ నేపథ్యంలో చట్ట ప్రకారం మంత్రి కొండ సురేఖపై చర్యలు తీసుకోవాలని కోర్టుకు ఆయన కోరారు. కేటీఆర్ వ్యాఖ్యలపై కోర్టు స్పందించింది. మంత్రి కొండ సురేఖ ఏమి వాఖ్యలు చేసిందని కేటీఆర్‌ను ప్రశ్నించింది. దీంతో ఫిర్యాదు కాపీలో వివరాలన్నీ సమగ్రంగా ఉన్నాయని కోర్టుకు కేటీఆర్ తరఫు న్యాయవాది తెలిపారు. దీంతో వాటినే ప్రామాణికంగా తీసుకోవాలా? లేకుంటే స్టేట్మెంట్ ఇస్తారా? అని కోర్టు మళ్లీ ప్రశ్నించింది. ఆ వెంటనే మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ.. మంత్రి కొండ సురేఖ చేసిన వ్యాఖ్యలు చాలా అసహ్యంగా ఉన్నాయన్నారు. ఆ వివరాలు చెప్పమంటే చెప్తానని కోర్టుకు కేటీఆర్ తెలిపారు. హీరో నాగ చైతన్య, హీరోయిన్ సమంతా విడాకుల అంశంలో తెలంగాణ మంత్రి కొండా సురేఖ తనపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్.. ఆమెపై చర్యలు తీసుకోవాలంటూ నాంపల్లి ప్రత్యేక కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో విచారణకు మాజీ మంత్రి కేటీఆర్ బుధవారం నాంపల్లి కోర్టుకు హాజరయ్యారు. అయితే ఈ కేసులో మంత్రి కొండా సురేఖపై కేటీఆర్ రూ. 100 కోట్ల పరువు నష్టం దావా వేసిన సంగతి తెలిసిందే. నాగ చైతన్య, సమంత విడాకులకు కారణం కేటీఆర్ అంటూ మంత్రి కొండా సురేఖ తీవ్ర వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అంతేకాకుండా.. కేటీఆర్ వల్ల చాలా మంది హీరోయిన్లు.. త్వరగా పెళ్లి చేసుకుని జీవితంలో స్థిరపడిపోయారన్నారు. కొండ సురేఖ చేసిన ఈ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. దీంతో టాలీవుడ్ ప్రముఖులు సైతం స్పందించారు. కొండా సురేఖ వ్యాఖ్యలను ఖండించారు. ఇక టాలీవుడ్ హీరో అక్కినేని నాగార్జున సైతం మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై నాంపల్లి ప్రత్యేక కోర్టును ఆశ్రయించారు. మరోవైపు తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు మంత్రి కొండ సురేఖ మీడియా ముందు ప్రకటించిన సంగతి తెలిసిందే.

## నీ తాటాకు చప్పళ్లకు భయపడే వాళ్లం కాదు

(మొదటి తరువాయి)

భయపడేది లేదు. నాపై తొలుత వ్యక్తిగత ఆరోపణలు చేసి అవమానించింది కేటీఆరే. అందుకు బదులుగానే నేను మాట్లాడాను. ఆయన బాగోతం ప్రజలకు తెలుసు. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్ కేసు వ్యవహారంలో ఏం జరిగిందో, ఆ కేసులను ఏ విధంగా నీరుగార్చారో తెలుసు. ఇప్పటి వరకు మాటకు మాటతోనే బదులిచ్చాను. లీగల్ నోటీసులకు నోటీసులతోనే బదులిస్తా. మేం చట్టాన్ని, న్యాయాన్ని గౌరవించే వ్యక్తులం. చట్టం, న్యాయం ప్రకారం ముందుకు వెళ్తాం అని అని బండి సంజయ్ పేర్కొన్నారు. తన పరువుకు నష్టం కలిగించేలా వ్యాఖ్యలు చేశారంటూ కేంద్రమంత్రి బండిసంజయ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లీగల్ నోటీసు పంపిన విషయం తెలిసిందే. తాజాగా కేటీఆర్ లీగల్ నోటీసుపై కేంద్రమంతి ఘాటైన జవాబిచ్చారు. తాటాకు చప్పళ్లకు భయపడేది లేదు. రాజకీయంగా ఎదుర్కోలేక నోటీసులా.. విమర్శలకు నోటీసులే సమాధానమా.. అయితే నీకు నోటీసులు పంపుతా... కాచుకో. నువ్వు సుద్దపూస అనుకుంటున్నవా.. నన్ను అవమానిస్తూ మాట్లాడితేనే బదులిచ్చిన. మాటకు మాట... నోటీసుకు నోటీసుతోనే జవాబిస్తా అంటూ ఘాటుగా సమాధానం ఇచ్చారు. మాజీ మంత్రి కేటీఆర్ తనకు లీగల్ నోటీసు పంపినట్లు మీడియాలో చూసినట్లు తెలిపారు. లీగల్ నోటీసుతో భయపెట్టాలని చూస్తే ఇక్కడ భయపడే వారెవరూ లేరన్నారు. తనను రాజకీయంగా ఎదుర్కొనే దమ్ములేక లీగల్ నోటీస్ ఇవ్వడం చూస్తుంటే జాలేస్తోందని... స్పష్టం చేశారు. తనపై తొలుత వ్యక్తిగత ఆరోపణలు చేసి అవమానించింది కేటీఆరే అని చెప్పుకొచ్చారు. అందుకు బదులుగానే మాట్లాడినట్లు తెలిపారు.కేంద్రమంత్రి బండి సంజయ్‌కు మాజీ మంత్రి కేటీఆర్ లీగల్ నోటీసులు ఇచ్చారు. తన పరువుకు నష్టం కలిగేంచేలా వ్యాఖ్యలు చేశారని .. వారం రోజుల్లో బేషరతుగా క్షమాపణలు చెప్పకపోతే లీగల్ యాక్షన్ తప్పదని హెచ్చరించారు.

## దీపావళి నుంచి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు

(మొదటి తరువాయి)

నిర్ణయించారు. ఈ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వంపై ఏడాదికి రూ.2700 కోట్ల భారం పడుతుందని మంత్రివర్గంలో చర్చ జరిగింది. ఉచిత ఇసుక విధానంలో సీనరేజ్, జీఎస్టీ ఛార్జీల రద్దుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సీనరేజ్ ఛార్జీల రద్దు వల్లే ప్రభుత్వంపై రూ.264 కోట్ల భారమని అంచనా వేశారు. ఉచిత ఇసుక లక్ష్యం నెరవేర్చేందుకు నష్టం భరిద్దామని సీఎం చంద్రబాబు చెప్పినట్టు సమాచారం. పట్టా భూముల్లో ఎవరి ఇసుక వారు తీసుకునేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఉచిత ఇసుక సరిగా అమలయ్యేలా చూడాలని మంత్రులు, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఇసుక లేని జిల్లాల్లో మినరల్ డీలర్లను పెట్టి ధరల నియంత్రణ చేపట్టాలని నిర్ణయించారు. ఇసుక విధానాన్ని అతిక్రమిస్తే ... పిడి యాక్ట్ పెట్టాలని కూడా ఆదేశించారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగ కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలను మంత్రులు పార్థసారధి, అనిత, నాదెండ్ల మనోహర్, కొల్లు రవీంద్ర వివరించారు. కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ఇసుక సీనరేజ్, జీఎస్టీ ఛార్జీలు రద్దుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. పూర్తిగా ఉచితంగా ఇసుకను అందజేస్తున్నామని తెలిపారు. ఉచిత ఇసుకతో వ్యాపారం చేసే వారిపై చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఉచిత ఇసుకను అక్రమంగా రవాణా చేసినా, విక్రయించిన వారిపై పీడీ యాక్ట్ కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఇసుక కొరత ఉన్న ఐదు జిల్లాలో ప్రత్యామ్నయ్య పాయింట్లు ఏర్పాట్లు చేయనున్నా మని వివరించారు. ఉచిత ఇసుకను ఇతర సరిహద్దు రాష్ట్రాలకు తరలించకుండా చెక్‌పోస్టులను బలోపేతం చేస్తామని, నిరంతరం సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోలన్నింటినీ ఈ పోర్టల్ గెజిట్‌లో పొందుపరిచేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. రూ. 20 కోట్ల ఆదాయం వచ్చే దేవాలయాల కమిటీల్లో ఇదివరకు ఉన్న 15 మంది గల సభ్యుల సంఖ్యను 17 కు పెంచేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందుల్లో బ్రాహ్మణులకు, నాయీ బ్రాహ్మణులకు సభ్యత్వం ఇవ్వాలని నిర్ణయించారు.

## సరిహద్దుల్లో శాంతి భద్రత

(మొదటి తరువాయి)

ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. సరిహద్దు గస్తీపై జరిగిన ఒప్పందాన్ని ఇరువురు నేతలు స్వాగతించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. సరిహద్దులో శాంతి, సుస్థిరతను కాపాడుకోవడం ఇరు దేశాల ప్రాధాన్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఐదేళ్ల తర్వాత అధికారికంగా సమావేశం అవుతున్నాం. భారత్-చైనా సంబంధాలు ఇరు దేశాల ప్రజలకే కాకుండా ప్రపంచ శాంతి, సుస్థిరత, పురోగతికి ఎంతో ముఖ్యమని విశ్వసిస్తున్నాం. గత నాలుగేళ్లుగా సరిహద్దులో తలెత్తిన సమస్యలపై ఇటీవల వచ్చిన ఏకాభిప్రాయాన్ని స్వాగతిస్తున్నాం. సరిహద్దులో శాంతి, సుస్థిరతను కాపాడుకోవడం మన ప్రాధాన్యంగా ఉండాలి. పరస్పర విశ్వాసం, గౌరవం, సున్నితత్వం అనేవి మన సంబంధాలకు ప్రాతిపదికగా ఉండాలి‘ అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. గత ఐదేళ్లలో మోదీ-జిన్‌పింగ్‌లు అధికారికంగా చర్చలు జరపడం ఇదే తొలిసారి. వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి కొన్నేళ్లుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు ముగింపు పలుకుతూ కీలక గస్తీ ఒప్పందం కుదిరిన నేపథ్యంలో వీరి భేటీ మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.

## దూసుకొస్తున్న దావా తుఫాన్

(మొదటి తరువాయి)

200 రైళ్ల సర్వీసులను రద్దు, దారిమళ్లించినట్లు సమాచారం. మరోవైపు, ఈ తుపానుతో ఒడిశా ప్రభుత్వం అప్రమత్తమైంది. ముందస్తు చర్యల్లో భాగంగా ఇప్పటికే 23వ తేదీ నుంచి 25 వరకు జరగాల్సిన పరీక్షలన్నింటినీ రద్దు చేసింది. ఈ నెల 27న జరగాల్సిన ఒడిశా సివిల్ సర్వీస్ ప్రిలిమినరీ పరీక్షను సైతం వాయిదా వేశారు. కొత్త తేదీని తర్వాత ప్రకటించనున్నట్లు అధికారులు తెలిపారు. అలాగే, ఈ నెల 24, 25 తేదీల్లో నందన్‌కానన్ జూ, బొటానికల్ గా÷-డ్గ÷న్‌లకు సందర్శకులను అనుమతించరాదని నిర్ణయించారు. అలాగే, నేటి నుంచి ఈనెల 25 వరకు సిమిలిపాల్ టైగర్ రిజర్వు, భితార్కనిక జాతీయ పార్కులను మూసివేస్తున్నట్లు తెలిపారు. తుపాను సమయంలో మూగ జీవాలకు ఆశ్రయం కల్పించాలని మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి గోకులానంద మల్లిక్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జంతువులు ఏవైనా గాయపడినట్లు గుర్తిస్తే.. 1962 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.

## హైడ్రాపై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరణ

(మొదటి తరువాయి)

పార్టీ చీఫ్ కేఏ పాల్ వేసిన పిల్‌ను హైకోర్టు బుధవారం మరోసారి విచారణ చేపట్టింది. భవనాలను కూల్చివేయకుండా హైడ్రాకు ఆదేశాలు జారీ చేయాలని పాల్ వాదించారు. బాధితులకు నోటీసులు జారీ చేయాలనీ, వారు ఇండ్లు ఖాళీ చేయడానికి లేదా కోర్టుల్లో కేసులు వేసేందుకు సమయం ఉండేలా నోటీసులు ఉండాలని కోరారు. పేదలను గుర్తించి పునరావాసం కల్పించాలని కోరారు. మూసీ రివర్‌బెడ్‌లో నిర్మాణాల కూల్చివేతలకు ముందు అధికారులు ఆ ఇండ్లకు మార్కింగ్ చేశాక చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటున్నామనీ, బాధితులకు పునరావాస చర్యలు తీసుకుంటున్నట్టు ప్రభుత్వం తరఫున అదనపు ఏజీ ఇచ్చిన హామీని హైకోర్టు రికార్డు చేసింది. పరిహారంపై సంప్రదిపులు చేశాకే అక్రమ నిర్మాణాల కూల్చివేత చేపడుతున్నామన్నారు. హైకోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాల మేరకే కూల్చివేతలు ఉంటాయని హైడ్రా లాయర్ చెప్పారు. వాదనల తర్వాత హైకోర్టు ధర్మాసనం, స్టే జారీ చేయాల్సిన పరిస్థితులు లేవంటూ తదుపరి విచారణను 3 వారాలకు వాయిదా వేసింది. అప్పటిలోగా కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వంతో పాటు హైడ్రాను ఆదేశించింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ అలోక్ అరాథే, జస్టిస్ జె.శ్రీనివాస్‌రావు డివిజన్ బెంచ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.

## తిరుమలలో టిక్కెట్ల దందా వ్యవహారం

(మొదటి తరువాయి)

పేరిట విఐపి బ్రేక్ దర్శనం ఇప్పిస్తామని.. దళారులు భక్తుల నుంచి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ పోలీసులకు చిక్కిన విషయం తెలిసిందే.. ఇటీవల ఇదే విషయంలో ఏపీకి చెందిన ఓ ఎమ్మెల్సీ పై కూడా కేసు నమోదైంది.. బ్రేక్ టికెట్ల పేరిట డబ్బులు వసూలు చేసినట్లు ఆమెపై కేసు నమోదైంది. ఈ తరుణంలోనే ఓ రాష్ట్రానికి చెందిన సీఎం పేరుతో ఏకంగా.. ఆయన లెటర్ హెడ్ తో వీఐపీ బ్రేక్ దర్శన టికెట్లను అమ్మేందుకు ప్రయత్నించి ఓ దళారీ అడ్డంగా బుక్కయ్యాడు. పాండిచ్చేరి సీఎం లేఖ ద్వారా విఐపి బ్రేక్ దర్శనం టికెట్లను ఇప్పిస్తానని డబ్బులు వసూలు చేస్తున్న దళారికి తిరుమల పోలీసులు అతనికి దిమ్మతిరిగేలా చెక్ పెట్టారు. పుదుచ్చేరి సీఎం లేఖ ద్వారా వీఐపీ బ్రేక్ టికెట్లను విక్రయిస్తుండగా దళారీ బద్మనాభం అలియాస్ భరత్ ను తిరుమల టూ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పద్మనాభం ఈ నెల 21 న నెల్లూరుకు చెందిన ఐదుగురు భక్తులకు విఐపి బ్రేక్ దర్శనం ఇప్పిస్తానని రూ. 23 వేలు తీసుకున్నాడు.. విఐపి దర్శనం టికెట్స్ కాకుండా రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లను ఇప్పించాడు. విఐపి దర్శనం టికెట్లు రాకపోవడంతో డబ్బులు తిరిగి ఇవ్వాలని నెల్లూరుకు చెందిన భక్తుడు విజయ్ కుమార్.. డిమాండ్ చేశారు. డబ్బులు తిరిగి ఇచ్చేందుకు బద్మనాభం నిరాకరించడంతో విజయ్ కుమార్ టిటిడి విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశాడు.. ఈ మేరకు భక్తుడు తిరుమల టూ టౌన్ పిఎస్ లో ఫిర్యాదు చేశాడు.. దీంతో అతని స్టేట్‌మెంట్‌ను విజిలెన్స్ ఇన్స్పెక్టర్ శంకర్ బాబు రికార్డ్ చేశారు..

## మూసీ సుందరీకరణ కాదు.. మురికిని నివారించండి

(మొదటి తరువాయి)

ఉన్నాయి. అయినా, మాకు ఆందోళనగానే ఉంది. మీరే మమ్మల్ని కాపాడాలి. మూసీ సుందరీకరణ కంటే మా ఇళ్లే ముఖ్యం. సుందరీకరణ కంటే ముందు డ్రైనేజీ క్లీన్ చేయండి. సియోల్ వెళ్లిన బృందం చూపిస్తుంది కదా.. తెల్లటి నీళ్లు. ఇక్కడ కూడా అలా చేస్తే మేమే వెళ్లిపోతాం. మేం కట్టుకున్న మంచి ఇళ్లు వదిలి.. డబుల్‌బెడ్రూమ్ ఇళ్లకి ఎలా వెళ్లగలం? వీళ్లు పెట్టే టెన్షన్‌కి ఆరోగ్యాలు పాడవుతున్నాయి. రూ.కోట్లు ఇచ్చినా.. మా ప్రాణాలు పోయినా మేం ఇక్కడి నుంచి కదలం అని పలువురు నిర్వాసితులు ఈటల వద్ద సమస్యలు ఏకరువు పెట్టారు




# నిరుపేద కుటుంబాలలో వెలుగులు నింపడమే లక్ష్యం





**-ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**

**తరంగాలు ప్రతినిధి/ రాయపర్తి :** నిరుపేద కుటుంబాలలో వెలుగులు నింపడమే లక్ష్యమని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.రాయపర్తి మండలంలోని పెరికేడు గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన ఊగ వెంకటమ్మ, అదేవిధంగా కొండాపూర్ గ్రామానికి చెందిన కూరపాటి ప్రభాకర్ ఇటీవల మృతి చెందారు.రాయపర్తి మండలంలోని రెండు గ్రామాల నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షుడు సురేంద్ర రాథోడ్ నాయక్ దృష్టికి రావడం తో ఆ కుటుంబాలను ఆదుకోవాలనే ఉద్దేశంతో నిరుపేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి, పేద కుటుంబాలు ఎక్కడ కనిపిస్తే అక్కడ నేనున్నానని ముందుకొచ్చే ఆపద్బాంధవుడు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే స్పందించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పెరికేడు, కొండాపూర్ గ్రామాలకు చెందిన నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచారు.ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ కార్యకర్త వల్లాల సుధాకర్ ద్వారా రెండు కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పిరికేడు, కొండాపూర్ గ్రామాలకు చెందిన కొండ యాకయ్య,నాగరాజు, రాధారపు రాజు,కూరపాటి ప్రభాకర్,ఎండి ఖదీర్, సదానందం,రామ్మూర్తి, ఐలయ్య,మహేందర్,ఇరు గ్రామాలకు చెందిన పెద్దమనుషులు,యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తన సొంత ఖర్చులతో గ్రామంలోని పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు

**-మాఖం. నరసింహారావు**

**తరంగాలు మఠంపల్లి మండలం**
రఘునాధపాలెం గ్రామం కొండలు వాటర్ ప్లాంట్ ఎదురుగల వీధిలో జెసిబి తో శుభ్రం చేపించడం ప్రజల మరియు రైతుల సౌకర్యార్థం గంగమ్మ గుడి వద్ద అందుబాటులో ఉన్న బోరుకు కావలసిన కొత్త మోటార్ స్టార్టర్ బాక్స్ ని అందుకు సంబంధించిన



కొంత వైరునున తన సొంత ఖర్చులతో సమకూర్చి ప్రజల మరియు పశువుల సౌకర్యం నీటి దాహార్తి కోసం మరియు కొత్తగా అయ్యప్ప దారణ చేసిన వారి నీటీ అవసరాల కోసం కొత్తమోటార్ స్టార్టర్ బాక్స్ ని బిగించడం జరిగింది ఈ కార్యక్రమంలో పసుపులేటి నరసింహారావు మహమ్మద్ అక్బర్ తోట నరసింహారావు షేకు నన్నేసా ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# దీపం పథకానికి అర్హతలు ఇవే



**తరంగాలు/ఆంధ్రప్రదేశ్ స్టేట్ బ్యూరో**
ఏపీలో దీపం పథకం కింద ఉచితంగా మూడు సిలిండర్లు అందజేయనున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ పథకానికి అర్హతలు ప్రకటించారు. 1.విధిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉండాలి. 2గ్యాస్ కనెక్షన్ కలిగి ఉండాలి. 3.ఆర్థికంగా వెనకబడిన వారైతే అర్హులు. 4బీపీఎల్ కుటుంబాలు దరఖాస్తు చేయాలి. 5వైట్ రేషన్ కార్డు ఉన్న వారిని ప్రామాణికంగా తీసుకుంటారు.

# ప్రియాంక గాంధీ నామినేషన్

**-కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్**



**తరంగాలు /హైదరాబాద్:**
కేరళలోని వయనాడ్ లోకసభ స్థానానికి జరిగే ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గా ప్రియాంక గాంధీ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి లోకసభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో కలిసి టిపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ పాల్గొన్నారు.

## విత్తన డీలర్లు విధిగా రికార్డులు నమోదు చేయాలి




**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
బుధవారం రోజున మండల వ్యవసాధికారి బి.వెంకన్న పీఏసీఎస్ ధన్నసరి,కేసముద్రం పాయింట్,ఉప్పరపల్లి గోదాము మరియు మండలంలోని వివిధ ఎరువుల దుకాణాలను తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వెంకన్న మాట్లాడుతూ,ప్రతి డీలర్ ఎరువులకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్లు,ఇన్వాయిసులు,ఈ పాస్ మిషన్ పరిశీలించాలని తెలిపారు.ప్రతి ఎరువుల డీలర్ విధిగా స్టాక్ రిజిస్టర్ మెయింటైన్ చేయాలని,స్టాక్ రిజిస్టర్ తో సమానంగా గోడౌన్ బ్యాలెన్స్,ఈపాస్ మిషన్ బ్యాలెన్స్ సమానంగా ఉండే విధంగా మెయింటైన్ చేయాలని అన్నారు.రైతులకు ఆధార్ కార్డు మీద మాత్రమే ఎరువులను సరఫరా చేయాలని,రైతులు తమకు కావలసిన ఎరువుల కోసం సొసైటీ సెంటర్లకు,ఎరువుల షాపులకు,ఆగ్రో రైతు సేవా కేంద్రాలకు గాని వెళ్ళినప్పుడు తప్పనిసరిగా వారి యొక్క ఆధార్ కార్డు తీసుకువెళ్లి తమకు కావలసిన ఎరువులను తీసుకోవాలని సూచించారు.మండలంలోని ప్రతి ఎరువుల డీలర్ తమ షాపులో ఉన్నటువంటి అన్ని రకాల కంపెనీ ప్రిన్సిపల్ సర్టిఫికెట్స్,ఓ ఫామ్స్,ఎరువులు,పురుగు మందుల లైసెన్సులో పొందుపరచాలని తెలిపారు.డీలర్లు ఎవరైనా కొత్తగా గోదాములు తీసుకుంటే అట్టి గోడౌన్,ఎరువులు,పురుగుమందుల,విత్తన లైసెన్సులు నమోదు చేసుకోవాలని సూచించారు.ప్రతి డీలరు తమ వద్ద ఉన్న ఎరువుల నిల్వలను ప్రతిరోజు మండల వ్యవసాయ అధికారికి తెలియజేయాలని,ఎవరైనా డీలరు నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సిబ్బంది,ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు మారినా మారని విద్యార్థుల తలరాతలు...! తీరని విద్యార్థుల బాధలు ...!!

**-బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలగాని వెంకటేష్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు అయిత గోని జనార్ధన్ గౌడ్ ....**





**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి:**
పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లని తక్షణమే విడుదల చేయాలని, అదేవిధంగా పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్చార్జిలని పెంచాలని బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ను ముట్టడించారు.ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలగానే వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా విద్యార్థుల తలరాతలు మారడం లేదని, విద్యార్థి బాధలు తీరలేదన్నారు.గత ఐదు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లని తక్షణమే విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తుని కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎస్సీ,ఎస్టి,బిసి,ఈ బీసీ, మైనారిటీ విద్యార్థుల గత రెండు సం.రాల ఫీజుల బకాయిలు 3 వేల కోట్లు వెంటనే చెల్లించాలన్నారు.ఇంజనీరింగ్ పి.జి. డిగ్రీ-ఇంటర్ తదితర కాలేజి కోర్సులు చదివే బిసి,ఈ బీసీ విద్యార్థులు పూర్తి ఫీజులు మంజూరు చేయాలని,ఈ స్కీమును 2008 పెట్టినట్లుగా యదాతథంగా అమలు చేయాలన్నారు.కాలేజి ద్యార్థులకు సంవత్సరానికి 20 వేల స్కాలర్ షిప్ ప్రతి విద్యార్థికి మంజూరుచేయాలని, ఇంటర్ మీడియట్ కోర్సులు చదివే విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ రేటు రూ.1800 నుండి రూ.15 వేలకు పెంచాలని,మొత్తం ప్రభుత్వమే మంజూరు చేయాలన్నారు.ఎస్సీ,ఎస్టి,బిసి కాలేజీ హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీలను నెలకు రూ.1500 నుండి 3 వేలకు, పాఠశాల ఎస్సీ,ఎస్టి,బిసి హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీలను నెలకు రూ.1100 నుంచి 2 వేలకు పెంచాలని,బి.సిలకు జనాభా ప్రకారం అదనంగా మరో 120 బి.సి గురుకుల పాఠశాలలు మంజూరు చేయాలన్నారు. ముఖ్యమంత్రి బి.సిలకు 33 గురుకుల పాఠశాలలు,15 బి.సి గురుకుల డిగ్రీ కాలేజిలు మంజూరు చేశారు. బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణన్న నాయకత్వంలో 120 బి.సి గురుకుల పాటశాలలు, 50 డిగ్రీ కాలేజిలు మంజూరు చేయాలని పోరాడుతున్నామన్నారు. పూర్తి డిమాండ్లు పరిష్కరించే వరకు ఉద్యమిస్తామని ఎస్సీ,ఎస్టి,బిసి విద్యార్థులకు 300 కాలేజీ హాస్టళ్ళు కొత్తగా ప్రారంబించాలన్నారు. దరఖాస్తు చేసిన విదేశీ విద్యార్థులందరికి 20 లక్షల పై ఫండు" మంజూరు చేయాలి. బి.సి. కాలేజి హాస్టళ్లకు, గురుకుల పాటశాలలకు స్వంత భవనాలు నిర్మించాలి. లేనియెడల బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నామన్నారు. బీసీ కులగలను వెంటనే ప్రారంభించి బీసీలకు 42శాతం రిజర్వేషన్ పెంచిన తర్వాతనే స్థానిక సంస్థలు జరపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు అయతాగోని జనార్దన్ గౌడ్,బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షుడు కర్నాటి యాదగిరి, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి,జక్క నాగేశ్వరరావు, విద్యార్థి సంఘం నాయకులు పొగాకు రవికుమార్ ,బచ్చనబోయిన సాయికుమార్ యాదవ్, చింతల విజయకుమార్ ,బచ్చనబోయిన రాజు యాదవ్, తరుణ్ కుమార్ యాదవ్ ,మహేష్, మణికంఠ, స్వామి, శ్రీకాంత్ ,మహేందర్ ,అని కుమార్ ,ఫణి కుమార్ గణేష్ ,పృధ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు,పిల్లలకు తప్పక వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి..

**-జిల్లా వైద్య ఆరోగ్య శాఖ స్టాటిస్టికల్ అధికారి కృష్ణ**

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి:**
గర్భిణీ స్త్రీలు,చిన్న పిల్లలకు క్రమం తప్పకుండ వ్యాధి నిరోధక టీకాలు తప్పక ఇప్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ స్టాటిస్టికల్ అధికారి కృష్ణ అన్నారు.బుధవారం వేములపల్లి మండలం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రము మరియు శెట్టిపాలెం ఆరోగ్య ఉప కేంద్రంను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ స్టాటిస్టికల్ అధికారి కృష్ణ సందర్శించారు.ఈ సందర్భంగా ఉప కేంద్రం పని తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాలు తీసుకోవడం ద్వారా వారిలో వ్యాధి నిరోధక శక్తి వృద్ధి చెంది వ్యాధులు సోకినపుడు వాటిని ఎదుర్కొనే సామర్థ్యం కలిగి ఉంటారని తెలియజేసారు. మన దేశములో సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం అమలైన తరువాత పిల్లలలో సంభవించే మరణాలు మరియు అంగవైకల్యములు అరికట్టడ్డాయని తెలియ జెశారు.అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రములలోను,



ఉపకేంద్రంలలోను, అంగన్వాడీ కేంద్రములలోనూ ఉచితంగా లభిస్తాయని తెలియచేశారు. ప్రస్తుతం క్షయ,పోలియో, కంఠసర్పి,కొరింత దగ్గు, ధనుర్వాతం,హెపటైటిస్ బి, హీమోఫీలస్ ఇన్ ఫ్లూఎంజా, డయేరియా, తట్టు,రూబెల్లా, న్యూమోనియా వ్యాధులకు టీకాలు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు.కావున ప్రతి ఒక్కరు ఈ వ్యాధి నిరోధక టీకాల పట్ల అవగాహన కలిగి ఉండి వ్యాధులను అరికట్టుటలో తమ వంతు భాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.అదేవిదంగా ప్రతి గర్భిణీ కూడా ప్రభుత్వ ఆసుపత్రి లో కాన్పు అయినట్లయితే పుట్టిన వెంటనే ఇవ్వవలసిన టీకాలు ఉచితంగా అందజేస్తారని తెలియజేశారు.శిశువు పుట్టిన అర గంటలో తల్లి వద్ద లభించే ముర్రు పాలు శిశువుకు పట్టడం ద్వారా వ్యాధి నిరోధక శక్తి కలిగి ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ హెల్త్ ఎడ్యుకేటర్ వి.సత్యనారాయణ రెడ్డి, డి వై ఎస్ ఓ మాజిద్ అలీ, ఆయుష్ డా.చందన, సూపర్ వైసర్ శాంతమ్మ,ఎంఎల్ హెచ్ పి దాత్తాత్రేయ, ఏఎన్ఎం జయమ్మ,ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తికోసం తోడబుట్టిన అన్నను చంపిన తమ్ముడు

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
పేగు బంధం, మానవత్వం మరిచాడు. భూమికోసం సొంత అన్ననే చంపాడు. ఈ సంఘటన నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలంలో చోటుచేసుకుంది. నిందితులను అరెస్టు చేసినట్లు మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు తెలిపారు. బుధవారం మిర్యాలగూడ డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మాడుగులపల్లి మండలం నారాయణపురం చెందిన కాకునూరి నరసింహులుకు ముగ్గురు కుమారులు ఉన్నారు. కాకునూరి లింగయ్య, కాకునూరి కొండయ్య, కాకునూరి శ్రీనివాసులు ఉన్నారు. వీరిలో కాకునూరు లింగయ్య గత కొంతకాలం క్రితం మరణించారు. వీరికి తండ్రి ద్వారా సంక్రమించిన ఆరు ఎకరముల భూమిని పెద్ద అన్నయ్య చనిపోవడంతో వారి కుటుంబ సభ్యులకు తెలియకుండా మరియు రెండో అన్నయ్య కొండయ్యకు సంబంధించిన భూమిని కూడా మొత్తంగా ఆరెకరాలను కాకునూరు శ్రీను తన



పేరున రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు.5:42 ఈ విషయం ఇటీవల కాలంలో బయటపడటంతో కాకునూరి కొండయ్య శ్రీను ను భూమిని తిరిగి తన పేరున రిజిస్ట్రేషన్ చేయాలని పట్టుబట్టడమే కాకుండా పెద్ద మనుషుల్లో పంచాయతీ పెట్టడం జరిగింది.కాకునూరి శ్రీను పెద్ద అన్నయ్య అయిన లింగయ్య కు సంబంధించిన భూమి రెండు ఎకరాలు, రెండో అన్నయ్య కొండయ్య సంబంధించిన రెండు ఎకరాలు భూమిని తిరిగి ఇవ్వాలని మనసులో లేకపోవడంతో కొండయ్యపై కక్ష పెంచుకున్నాడు.ఈనెల 16వ తేదీన కిరాయి మనుషులు వేముల నాగరాజు, పందిరి లింగస్వామి లతో కలిసి మధ్యాహ్నం కొండయ్య ఇంట్లోకి చొరబడి ఆయన పై దాడి చేసి కత్తితో పొడిచి ఆయనని ఆటోలో చీరాల సురేష్, జిట్టబోయిన వెంకన్న సహాయంతో ఎత్తుకుపోతుండగా చుట్టుపక్కల వారు గమనించి వారిని అడ్డుకోవడంతో కొండయ్యను అక్కడ వదిలేసి పరారైపోయారు.చుట్టుపక్కల వారు కొండయ్యని చికిత్స నిమిత్తం తరలిస్తుండగా మార్గమధ్యంలో కొండయ్య మరణించారు. పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు వారు ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి కాకునూరి శ్రీను మరియు లింగస్వామి, నాగరాజు, సురేష్, వెంకన్న ల ను అరెస్ట్ చేసి విచారించి బుధవారం కోర్టుకు రిమాండ్ చేసినట్టు తెలిపారు. సమావేశంలో మిర్యాలగూడ గ్రామీణ, సీఐ వీరబాబు, మాడుగులపల్లి ఎస్సై కృష్ణయ్యలు ఉన్నారు.

## సీనియర్ కాంగ్రెసు నాయకులు అలంశెట్టి లక్ష్మినారాయణ పార్థీవ దేహానికి నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు

**-ఫాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి 10,000/-ఆర్థిక సహకారం అందచేత**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెపహాడ్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అలంశెట్టి లక్ష్మినారాయణ అనారోగ్యంతో బాధపడుతూ తుదిశ్వాస విడవగా సమాచారం తెలుసుకున్న ఆత్మకూరు(ఎం) మండల పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి మృతుని పార్థీవ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు 10,000 ? రూ.లు ఆర్థిక సహకారం అందించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, మాజీ సర్పంచ్ సుబ్బూరు వెంకటేష్, గ్రామ శాఖ అధ్యక్షులు ఎగ్గిడి యాదగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కందడి అనంత రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు కట్టెకోల హన్మంతు గౌడ్, మండల ఓబీసీ అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్, పాక్స్ డైరెక్టర్ లు నోముల వెంకట్ రెడ్డి, బొడిగే వెంకటయ్య, నాయకులు కందడి దశరథ రెడ్డి, పోకల భిక్షపతి, హరిబాబు,యెలెందర్, రమేష్, వెంకట్ నర్స్, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి కి కానుకలు సమర్పించిన భరత్-శ్రీవాణి దంపతులు



**తరంగాలు -నర్సింహులపేట**
నర్సింహులపేటమండల కేంద్రం లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం వద్ద బుధవారం సీనియర్ నాయకులు మాజీ జెడ్పి చైర్ పర్సన్ మేరుగు సత్యనారాయణ కుమారుడు భరత్-శ్రీవాణి దంపతులు స్వామి వారికి



పాదాలు, వెండి పూలు మరియు పీఠం రూ 50 వేల విలువగలవి సంప్రోక్షణ చేసి స్వామి వారికి సమర్పించారు.ఈ కార్యక్రమం లో ఆలయ ఈ ఓ వేణుగోపాల్, మేరుగు సత్యనారాయణ - విజయ దంపతులు మరియు బైరి రమేష్ అర్చకులు శ్రీ నందనచార్యులు, రామాచార్యులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper

# అక్రిడేషన్ తో సంబంధం లేకుండా వర్కింగ్ జర్నలిస్టులందరికి ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలి

**-చిన్న పెద్ద పత్రికల తారతమ్యం చూపకుండా ఉండాలి**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ కార్యాలయంలో టీ జే యూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని వివిధ పత్రికలలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి నిర్మాణానికి సరిపోయే విదంగా సుమారు ఒక 200 గజాల స్థలం వుండే విదంగా ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ పథకంలో ఇండ్లు నిర్మించి జర్నలిస్టులకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు . పొద్దుగాల లేచిన దగ్గర నుంచి రాత్రి పొద్దుపోయే వరకు ప్రజా ప్రతినిధుల మరియు ప్రభుత్వ అధికారుల వార్తలను సేకరించి ప్రజలకు తెలియజేసే జర్నలిస్టులకు ప్రభుత్వ పథకాల్లో ప్రత్యేక కోటా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు . అక్రిడేషన్ కార్డ్ తో సంబంధం లేకుండా చిన్న పత్రికలు , పెద్ద పత్రికలు అనే తారతామ్యం చూపకుండా కష్టపడే వర్కింగ్ జర్నలిస్టులు అందరికి న్యాయం చేయాలని కోరారు . అక్రిడిటేషన్ పేరుతో కొంత మందికే ఇంటి స్థలాలు కేటాయించడం సరికాదు అని అన్నారు . ప్రతి జర్నలిస్ట్ కి స్వంతింటి కల ఒక స్వప్నం అని అది కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చుతుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో టీ జే యూ మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి , టీ జే యూ మండల గౌరవ సలహాదారులు గుర్రాల నాగరాజు , టీ జే యూ మండల ఉపాధ్యక్షులు షేక్ అజీజ్ , టీ జే యూ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్ , టీ జే యూ మండల కార్యదర్శి పొన్నగాని సతీష్ గౌడ్ , టీ జే యూ మండల సహాయ కార్యదర్శి పానుగంటి బాల గంగాధర్ , టీ జే యూ మండల కోశాధికారి కట్టెకోల రమేష్ గౌడ్ , టీ జే యూ మండల మహిళా కన్వీనర్ దంతూరి సుమలత గౌడ్ , టీ జే యూ మండల కార్యవర్గ సభ్యులు గుర్రం సురేష్ తదితరులు పాల్గొన్నారు .

# ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**-సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి**




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల కార్మిక సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి కోరారు. బుధవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు కార్మికులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వాలు మారిన సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న బిల్లులను మంజూరు చేసి ఈ కుబేర వ్యవస్థను రద్దు చేయాలని ఖజానా శాఖ ద్వారా బిల్లులను తెలియజేసి పాత విధానాన్ని కొనసాగించాలని కోరారు. ధరల పెరుగుదల ప్రకారం 51 శాతం ఫిట్మెంట్ ఇవ్వాలని రెండో వేతన సంఘం సిఫారసుల నివేదికను తెప్పించుకొని అమలు చేయాలన్నారు. అందరికీ ఈహెచ్ఎస్ అమలు చేయాలని సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ పథకాన్ని అమలు చేయాలన్నారు. జీవో 317 ను సమీక్షించి బాధితుల ఫిర్యాదుల అన్నింటిని పరిష్కరించాలన్నారు కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనిస వేతనాలు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం జిల్లా నాయకులు చల్లా చంద్రారెడ్డి, డివై ఎఫ్ ఐ పట్టణ కార్యదర్శి పల్లా బిక్షం, కృష్ణయ్య, తక్కెల్లంపల్లి యేసు తదితరులు పాల్గొన్నారు.

## బిసి పవర్ మండల అధ్యక్షుడిగా భూస రాజు



**తరంగాలు /నర్సంపేట ఆర్సి :**
నర్సంపేట బీసీ పవర్ మండల అధ్యక్షుడిగా మహేశ్వరం గ్రామానికి చెందిన భూస రాజుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం నర్సంపేట మండల బిసి పవర్ కార్యాలయంలో బీసీ పవర్ డివిజన్ అధ్యక్షులు బానే సుభాష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర బీసీ పవర్ అధ్యక్షులు,బీసీ కులాల ఐక్యవేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆబోతు రాజు యాదవ్ మాట్లాడుతూ బీసీల యొక్క హక్కులకు భంగం కలుగుతున్న ఈ పాలకులకు బీసీలపై సవితి తల్లి ప్రేమ కనబడుతున్నారని అగ్రవర్ణ రిజర్వేషన్లు అమలు చేస్తూ జీవో నెంబర్ 29 ద్వారా బీసీ విద్యార్థుల జీవితాలకు వెలుగులు లేకుండా చేయడమే లక్ష్యంగా కుట్ర పన్నుతున్నారని అన్నారు. అనంతరం మండల అధ్యక్షుడు భూస రాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షుడుగా ఎన్నికొన్న వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాజు మాట్లాడుతూ బీసీల సమస్యలపై బీసీలే పోరాడాలని విషయాన్ని బీసీ ప్రజలు గ్రహిస్తున్నారని ఇకనుండి ఎవరి సమస్యలపై వారే పోరాడాలసిన అవసరం ఉందని,అందుకోసం బీసీల పోరాటంలో బీసీ పవర్ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మచ్చిక రాజు గౌడ్,జిల్లా మహిళా అధ్యక్షురాలు వరంగంటి కవిత,డివిజన్ అధ్యక్షురాలు గాదం స్వప్న రేఖ,విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు కొమ్మ శ్రీకాంత్, కార్మిక విభాగం జిల్లా మూటం కన్నీ, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన మార్నేని దంపతులు





**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:**
హన్మకొండ డి కన్వెన్షన్ లో జరిగిన మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు మనుమల్ల దోతీ కట్టించు కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెని రవీందర్ రావు-మధుమతి దంపతులు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రేవూరి.



**తరంగాలు/ పరకాల**
పరకాల నియోజకవర్గం పరకాల పట్టణం , మండల పరిధిలోని పదిమంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బుధవారం రోజున పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి హనుమకొండలోని తన నివాసంలో అందజేశారు. పరకాల చెందిన లబ్ధిదారులు టీ.కళావతి, డి.నిర్మల, వి.ప్రభాకర్, జే. రాజేశ్వరి, బి.సిద్ధు, కే. సుధాకర్, ఎం.సుధాకర్, కె.వీరభద్రయ్య, టి.శంకరయ్య, పి.రాజమౌళి, ఎండి సోహైల్ అలీ, టీ.కనకలక్ష్మి, ఎం.రాజు ,కే.సంతోష్ లకు చెక్కులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ,బొచ్చు శ్రీధర్, దార్న వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆనంద్, పుష్పలను పరామర్శించిన

**-టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య**





**తరంగాలు/ పరకాల**
బుధవారం రోజున హన్మకొండ ఆదిత్య హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పసుల పుష్ప ను పరామర్శించి వారికి ధైర్యం చెప్పినరు. అదేవిధంగా గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న దోమల ఆనంద్ ను పరామర్శించిన టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య వారి వెంట కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి ఉపాధ్యక్షుడు వంగ మహేష్, చంద్రరెడ్డి, దాసరపు ప్రేమ్, ఇనుగుల రవీందర్, బొల్లె సామెలు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలి

**-జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల**




**తరంగాలు -నర్సింహులపేట**
రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల అన్నారు. బుధవారం మండలంలోని వంతడుపుల గ్రామంలో పంట నమోదు కార్యక్రమాన్ని తనిఖీ చేసిన అనంతరం స్థానిక రైతుల వ్యవసాయ క్షేత్రాలలో పర్యటించి వ్యవసాయ సాగు విధానాన్ని పరీక్షించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పత్తి, కంది సాగులో మెలకువలు యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించారు. పత్తి పంట సాగు చేస్తే పంటకాలం త్వరగా పూర్తవుతుందని, యాసంగిలో ఇతర పంట కూడా వేసుకోవచ్చని రైతులకు తెలియజేశారు. ప్రస్తుతం పత్తి కాయ దశలో ఉన్న క్రమంలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. తమ వెంట మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

## చట్టాన్ని ప్రతి ఒక్కరు గౌరవించాలి

**ఎస్ ఐ మాలోత్ సురేష్**



**తరంగాలు -నర్సింహులపేట**
చట్టాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఎస్ ఐ మాలోత్ సురేష్ అన్నారు. నర్సింహులపేట పోలీస్ స్టేషన్ లో అమరవీరుల సంస్మరణ దినం పురస్కరించుకొని బుధవారం ఓపెన్ పోలీస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులకు పోలీస్ స్టేషన్లో నిర్వహణ, నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనలు, దొంగతనాల శిక్షలు, శాంతిభద్రల పరిరక్షణపై, పోలీస్ స్టేషన్లో ఉన్న ఆయుధాలపై ఎస్సై సురేష్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత గంజాయి, మాదకద్రవ్యాలకు బానిస కావడం వల్ల జీవితాలు నాశనం అయిపోతాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది విజయ్, కృష్ణ, రమేష్, యాకన్న విద్యార్థిని విద్యార్థులు ఆధ్యాపక బృందం పాల్గొన్నారు.

## పార్టీ పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవు





**తరంగాలు/ ప్రతినిధి,కే సముద్రం:**
కేసముద్రం మండల కేంద్రం మార్కెట్ ఆవరణలో ఎం సిపిఐయు పార్టీ మండల కమిటీ సమావేశం కామ్రేడ్ వేల్పుల వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కంచ వెంకన్న,రాష్ట్ర కమిటీ సభ్యులు నూకల ఉపేందర్ లు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో కేసముద్రం మండలంలో ఎం సిపిఐ పేరుతో కొంతమంది వ్యక్తులు పత్రిక ముఖంగా ప్రకటనలు చేస్తూ పార్టీ పేరు చెప్పి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వ్యక్తులతో మా పార్టీకి ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. అలాంటి వారు ఎంసీపీ ఐ పార్టీని పేరు చెప్పుకొని వాడుకునే విధానాన్ని ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు,వాణిజ్య,వ్యాపార,రాజకీయ ప్రజాప్రతితులు గ్రహించాలని, అట్టి వ్యక్తులను గతంలో పార్టీ నుంచి సస్పెండ్ చేయడం కూడా జరిగిందని,ఇట్టి విషయం గమనించాలని తెలిపారు. ఎంతోమంది ప్రాణ త్యాగాలతో కూడిన అమరవీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడ్డ పార్టీ ఎం సిపిఐ పార్టీ పేరు చెప్పుకొని పార్టీని అప్రతిష్టపాలు చేయడం సరైనది కాదని సూచించారు. ఎన్నికల కమిషన్ దగ్గర ఎంసీపీఐయు కామ్రేడ్ మద్ది కాయల అశోక్ నాయకత్వంలో రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని,అలాంటి పార్టీని ఇతరులు వాడుకొని అక్రమ వసుళ్ళకు పాల్పడినా, ఎలాంటి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరంగా కేసులు పెట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఇదే సందర్భంలో ఆగస్టు నెలలో మొగిలి తదితర నాయకులపై కేసముద్రం పోలీస్ స్టేషన్లో కేసు పెట్టడం జరిగిందని గుర్తు చేశారు. ఎం సిపిఐ పేరుతో గ్రామాలలో వ్యాపార వర్గాలు రాజకీయ ప్రతినిధుల దగ్గరికి వెళ్లి పబ్బం కడుక్కునే నాయకులకు తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కటకం బుచ్చిరామయ్య,మండల నాయకులు గంద్రకోట యాకయ్య,ధరావత్ రమేష్, వేల్పుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# పరకాల నృత్య కళాకారులను ప్రోత్సహించాలి...






**తరంగాలు/ పరకాల**
పరకాల పట్టణానికి చెందిన డాన్సర్ హేమంత్ (చెర్రీ) మరియు వైష్ణవి జంటగా కలిసి నటించిన రాజు యాదవ్ సినిమా కవర్ పాటకు సంబంధించి పోస్టర్ను బుధవారం రోజున వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బండి సారంగపాణి మరియు శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు ఈ పాట పోస్టర్ను విడుదల చేశారు. ఈ పాటకు హీరోగా నటించిన హేమంత్ (చెర్రీ)కి శాలువా కప్పి అభినందించారు. అలాగే వారు మాట్లాడుతూ పరకాల నుండి ఇంత మంచి కళాకారులు ఉండటం చాలా సంతోషకరమని అన్నారు. ఇలానే మీరు డాన్సుల్లో పాటల్లో కొనసాగుతూ మంచి ఉన్నత స్థాయికి చేరుకొని కన్న తల్లిదండ్రులకు మరియు పరకాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని అభినందించారు. ఈ యొక్క పాట చిత్రీకరణకు డైరెక్షన్ దీపక్ నాని , ప్రొడ్యూసర్ హేమంత్, కొరియోగ్రాఫర్ ప్రేమ్ , డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ రాజు మామిడి, డాన్సర్లు గా సాయితేజ, యశ్వంత్ , ప్రోత్సాహకులుగా మేకల అశోక్, వినయ్, అరుణ్, కార్తీక్, చిత్రీకరించడానికి పని చేశారని వారు తెలిపారు.

# ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తల మహా సమ్మేళనం....

**-కరపత్రాన్ని ఆవిష్కరించిన అయినవోలు మండల కమిటీ సభ్యులు...**
**-మహా సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి**
**-మండల అధ్యక్షులు కొత్తూరు ప్రవీణ్**



**తరంగాలు ప్రతినిధి/ఐనవోలు:**
నవంబర్ మూడవ తేదీన నిర్వహించే ధర్మసమాజ్ పార్టీ కార్యకర్తల మహా సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు కొత్తూరు ప్రవీణ్ పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు నవంబర్ 3తేదీన రంగారెడ్డి జిల్లా ఆదిభట్లలలో జరగబోయే పార్టీ మొదటి ప్లీనరీ మరియు కార్యకర్తల మహా సమ్మేళనానికి సంబంధించిన కరపత్రాన్ని ఐనవోలు మండల కేంద్రంలో మండల కమిటీ సభ్యుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ మహా సమ్మేళనానికి ఎస్సీ, ఎస్టీ,బీసీ సమాజం అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు.ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు ప్రవీణ్, ఉపాధ్యక్షులు కుమార్, కార్యదర్శి రాజేందర్,మండల సభ్యులు టి.అనిల్,నాగరాజు, ఎద్దు ప్రవీణ్,గణేష్, ప్రణయ్, అనిల్, జయపాల్, మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


# నూతన ఎంఈఓ ను కలిసిన ప్రైవేట్ స్కూల్ యజమాన్యం..



**తరంగాలు/ శాయంపేట**
శాయంపేట మండలంలో నూతనంగా మండల విద్యాశాఖ అధికారిగా పదవి బాధ్యతలు చేపట్టిన బిక్షపతిని బుధవారం రోజు శాయంపేట మండలానికి చెందిన ప్రైవేట్ స్కూల్ యజమాన్యం మర్యాద పూర్వకంగా కలిసి బొకే ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సమ్మయ్య, కుమారస్వామి, విజయ్, తిరుపతి, పృథ్వి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డ మోహన్ రావు చరిత్రలో నిలిచిపోతారు

**-బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నేత,నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**
**-మెడికల్ కళాశాల స్థల దాత దొడ్డా మోహన్ రావును సన్మానించిన పెద్ది దంపతులు**



**తరంగాలు/నర్సంపేట ఆర్సి:**
దొడ్డ మోహన్ రావు తన దాతృత్వాన్ని చాటుకొని నేడు ఒక జాతీయ స్థాయి కళాశాల,జిల్లా హాస్పటల్ నిర్మాణానికి సహకరించిన ఆయన సేవలు ఎప్పుడు చిరస్మరణీయంగా... చరిత్రలో నిలిచిపోతాయని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నేత,నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వారిని కొనియాడారు. నర్సంపేటలో విద్యా, వైద్యాన్ని అభివృద్ధి చేయాలనే నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆలోచన మేరకు గొప్ప మనసుతో,మానవతా హృదయంతో తన పుట్టిన స్థలం నర్సంపేట చుట్టుపక్కల పల్లె ప్రాంతాల ప్రజలకు మెరుగైన విద్య,వైద్య సదుపాయం అందించడానికి నిర్మించిన మెడికల్ కళాశాల,జిల్లా హాస్పటల్ స్థలాన్ని దాతగా అందించిన దొడ్డ మోహన్ రావును బుధవారం తన స్వగృహంలో నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి దంపతులు ఘనంగా సన్మానించారు. అనంతరం మెడికల్ కళాశాల చిత్రపటాన్ని బహూకరించారు. నర్సంపేట లాంటి మారుమూల ప్రాంతంలో కూడా మెడికల్ కళాశాల ఏర్పాటు కావడం స్థానిక పేద ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయం లభించడం మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పట్టుదలకు నిదర్శనం అని అన్నారు.

## ప్రాథమిక పాఠశాలను సందర్శించిన మండల విద్యాశాఖాధికారి బి . రాంమోహన్ రావు




**తరంగాలు -నర్సింహులపేట**
నర్సింహులపేట మండలంలోని పెద్దనాగారం ప్రాథమిక పాఠశాల ను మండల విద్యాశాఖాధికారి బి . రాంమోహన్ రావు ప్రార్థన సమయంలో సందర్శించడం జరిగింది.ఈ సందర్శన లో భాగంగా విద్యార్థుల హాజరు, వివిధ రకాల రిజిస్టర్ లను పరిశీలించడం జరిగింది . పెద్దనాగారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నెలలో శెలవులు ఎక్కువగా వినియోగించుకోవడం పట్ల ఆక్షేపణ తెలియజేశారు.పాఠశాల లో తరగతి గది , పరిసరాలు పరిశుభ్రంగా లేవని , పాఠశాల లో స్కావెంజర్ నియామకం ఎందుకు చేయలేదు అని ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది.అనంతరం ప్రాథమిక పాఠశాలలు అమర్ సింగ్ తండా , వస్రాం తండా , గోల్ తండా లను సందర్శించారు.ఈ సందర్శన లో పెద్దనాగారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు జానకి సుమన , సీఆర్పీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మోసపోతున్న తెలంగాణ రైతాంగం

**టిఆర్ఎస్ (డి) పార్టీ,రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
తెలంగాణ రైతాంగం రైతు రుణమాఫీ, రైతు బీమా,రైతుబంధులేక నానా అవస్థలు పడుతున్నారని టిఆర్ఎస్ (డి) పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ ఆవేదన చెందారు.గ్రామీణ ప్రాంతాలలో రైతాంగం పెట్టుబడికి డబ్బులు లేకపోవడం వల్ల,సకాలంలో బ్యాంకులో రుణాలు ఇవ్వకపోవడం వల్ల,ప్రభుత్వం నుండి రైతుబంధు సకాలంలో పూర్తిస్థాయిలో అందకపోవడం వల్ల రైతాంగం అనేక ఇబ్బందులకు గురవుతుందని నరాల సత్యనారాయణ ఆవేదన చెందారు.రైతులకు నాణ్యమైన వ్యవసాయ విత్తనాలు లేవు,క్రిమిసంహారక రసాయనిక మందులు లేవు.గిడ్డంగి సౌకర్యాలు,వ్యవసాయ మార్కెట్ సౌకర్యాలు అందుబాటులో లేకపోవడం వల్ల, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర రాకపోవడం వల్ల రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు.వ్యవసాయ రంగానికి రైతే వెన్నుముక.ఆ వెన్నుముక విరిగిపోయి గ్రామీణ ప్రాంతాలలో విలవిలలాడుతుంది.రైతులను పట్టించుకునే నాధుడే కరువయ్యాడు పత్తి,మిర్చి,వరి, పసుపు,మొక్కజొన్న,చెరకు పంటలకు సరైనటువంటి సౌకర్యాలను ప్రభుత్వం కల్పించకపోవడం వల్ల,రైతులకు దిగుబడి రాక నానా అవస్థలు పడుతూ అప్పుల పాలవుతున్నారు రైతే రాజు అన్నారు. రైతు రాజుగా లేడు రైతు అప్పుల పాలై అలమటిస్తున్నాడు. రైతు అప్పుల్లోనే పుడుతున్నాడు.అప్పుల్లోనే పెరుగుతున్నాడు. అప్పుల్లోనే జీవిస్తున్నాడు. తిరిగి అప్పుల్లోనే చనిపోతున్నాడే తప్ప వ్యవసాయ రంగం అభివృద్ధి చెందిన దాఖలాలు కనిపించడం లేదు.ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి రైతులకు న్యాయం చేయాలని టిఆర్ఎస్ (డి) పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ డిమాండ్ చేశారు.

# కిసాన్ పరివార్ సిఈఓ డా.వివేక్ ను సన్మానించిన

**కురవి మండల జర్నలిస్ట్ లు**



**తరంగాలు /కురవి:**
ఇటీవల డోర్నకల్ మండలంలో గాయపడిన జర్నలిస్ట్ కుటుంబానికి కిసాన్ పరివార్ సిఈఓ డాక్టర్ వివేక్ స్వయంగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించి,ఆర్థికసహాయం అందజేశారు.ఈ సందర్భంగా కిసాన్ పరివార్ సిఈఓ డాక్టర్ వివేక్ ను బుధవారం కురవిమండల జర్నలిస్ట్ లు సన్మానించారు. ఈ సందర్భంగా కిసాన్ పరివార్ సిఈఓ డాక్టర్ వివేక్ జర్నలిస్ట్ ల కుటుంబాలను తమ కుటుంబాలుగా బావిస్తామని,అవసరం,ఆపద వచ్చిన ప్రతి సందర్భంలోనూ అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కురవి మండల జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఇసుక పట్ల హర్షం

**-సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం**



**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో ఎన్టీఆర్ జిల్లా:**
ఉచిత ఇసుక విధానం అమలుపై హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి భవన నిర్మాణ కార్మికులతో కలిసి పాలాభిషేకం చేశారు ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య. రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జగ్గయ్యపేట పట్టణంలో భవన నిర్మాణ కార్మికుల అడ్డా వద్ద భవన నిర్మాణ కార్మికులతో కలిసి శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంచడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ....గత వైసిపి ప్రభుత్వంలో ఇసుక కొరత ఏర్పరిచి భవన నిర్మాణ కార్మికులకు పనులు లేకుండా చేసిందని అన్నారు. ఇసుక కొరతతో భవన నిర్మాణ కార్మికులకు పనులు లేక పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే భవన నిర్మాణ కార్మికులకు ఏర్పాటుచేసిన సంక్షేమ బోర్డులు కూడా మూసివేసి అనేక సంక్షేమ పథకాలను భవన నిర్మాణ కార్మికులకు అందకుండా చేసిందన్నారు. ఎన్డీఏ కూటమి అధికారం చేపట్టగానే చంద్రబాబు నాయుడు ఉచిత ఇసుక పంపిణీ మొదలుపెట్టగానే భవన నిర్మాణ కార్మికులలో ఆనందోత్సాహాలు మొదలయ్యాయని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం స్టాక్ పాయింట్ లు పెట్టి ప్రజలందరికీ ఇసుకను అందుబాటులో ఉంచుతుందన్నారు. ప్రభుత్వం కొలువుదీరి నెల రోజుల్లోనే మెగా డీఎస్సీ, వృద్ధాప్య పెన్షన్ల పెంపు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు,వృత్తి నైపుణ్య స్కీం ఏర్పాటు, అన్నా క్యాంటీన్లు పునరుద్ధరించడం మరియు ఉచిత ఇసుక స్కీమును ప్రవేశపెట్టడం చంద్రబాబు ప్రభుత్వానికే ఈ ఘనత దక్కిందని హర్షం వ్యక్తం చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటిని వంద రోజుల్లోనే నెరవేరుస్తుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సంగెపు బుజ్జిబాబు, గొట్టే నాగరాజు, పేరం సైదేశ్వర రావు, గింజుపల్లి వెంకట్రావు మరియు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నేలకంఠం ప్రసాద్,ఉపాధ్యక్షులు కర్ల జోజి, బత్తుల బుజ్జి, యూనియన్ సభ్యులు సాకి వెంకటేశ్వర్లు, నేలకంఠం నరసింహారావు, బత్తుల వెంకటేశ్వర్లు, బత్తుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా మురళీధర్ రావు జన్మదిన వేడుకలు







**తరంగాలు ప్రతినిధి/వరంగల్:**
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,ప్రియతమ నాయకుడు,మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని సికేఎం కాలేజ్ కొండా యువసేన ప్రెసిడెంట్, వరంగల్ ఈస్ట్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బత్తుల వినోద్ ఆధ్వర్యంలో సి.కే.ఎం కళాశాల వద్ద కేక్ కటింగ్ చేసి మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం పండ్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ నాయకులు పిసిసి డెలికేట్ మెంబర్ నల్గొండ రమేష్ హాజరై మాట్లాడుతూ మా అభిమాన నాయకుడు కొండ మురళీధర్ రావు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండి పేదలకు ఎప్పుడు సేవ చేసేలా భగవంతుని శక్తి నివ్వాలని ప్రార్థించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇనుగాల బాబు, నీలం మధు,నాగోతు మురళి, కుసుమ మురళి,చిమ్మని వేణు,కొమ్ముల ప్రదీప్,అరుణ్, ఎండి నవాజ్,శరత్,శ్రీధర్, చంటి,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు కొండ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల వాగ్దానం ప్రకారం ఏడు స్తంభాలకు అనుమతించిన మంత్రి పొంగులేటి

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**



ఎన్నికల ప్రచార భాగంలో రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్ శ్రీరామ్ నగర్ లో విద్యుత్ పోల్స్ లేక బాధపడుతున్న వారికి మంత్రి పొంగులేటి ఎన్నికల హామీ ప్రకారం విద్యుత్ ఏడు స్తంభాలు ఏర్పాటు చేసినందుకు గాను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్,హుసేన్ తదితరులు అభినందనలు తెలియజేశారు.ఎన్నికల హామి లో భాగంగా వరంగల్ క్రాస్ రోడ్,వార్త ఆఫీస్ ఏదురుగా గల శ్రీరామ్ నగర్ వెళ్ళు ప్రధాన రహదారి లో ఏడు కరెంట్ పోల్స్ ఏర్పాటు చేయాలని శ్రీరామ్ నగర్ ప్రజలు కోరగా బుధవారం ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాట ప్రకారంగా ఏడు నూతన కరెంట్ స్థంబాలు ఏర్పాటు చేయడం జరిగింది.స్థంబాలు ఏర్పాటు చేసినందుకు పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్ కి రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలియచేసినారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కళ్లెం.శేష్ రెడ్డి,ఎండి హుస్సేన్, వేల్పుల.శివ లింగం, వీరమల్ల.సంతోష్, కుదురుపాక.కిరణ్ కుమార్, గంధం. యాకయ్య, అయితగాని. రామకోటి తదితరులు అభినందనలు తెలియజేశారు.

## ప్రముఖ జర్నలిస్ట్ కల్లోజి మాతృమూర్తి మరణం పట్ల సంతాపం

**రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
కొత్తగూడెం ప్రముఖ జర్నలిస్ట్ కల్లోజి శ్రీనివాస్ మాతృమూర్తి ఇటీవల మరణించారు. బుధవారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని హేమచంద్రాపురం గ్రామంలోని ఆమె స్వగృహంలో చిత్రపటానికి డీసీఎంఎస్ చైర్మన్,రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు నివాళులర్పించారు. శ్రీనివాస్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె మృతి పట్ల సంతాపం తెలిపారు.పాల్వంచ క్రషర్ యజమాని దశదిన కర్మల్లో పాల్గొన్న కొత్వాల పాల్వంచ క్రషర్ యజమాని పచ్చువ వెంకటరత్నం ఇటీవల మరణించారు. బుధవారం స్థానిక లారీ అసోసియేషన్ హాల్ లో ఆయన దశదిన కర్మల్లో కొత్వాల పాల్గొని నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమాల్లో పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కొత్తగూడెం మాజీ ఎంపీటీసీ కొల్లు పద్మ, కాంగ్రెస్ నాయకులు వై. వెంకటేశ్వరరావు, కాపర్తి వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ ఓంకార్ ఆశయాలను కొనసాగిస్తాం...

**-నల్లబెల్లిలో ఘనంగా అసెంబ్లీ టైగర్,కామ్రేడ్ ఓంకార్ 16వ వర్ధంతి...**
**-ఓంకార్ చరిత్ర నేటి తరం రాజకీయ నాయకులకు స్ఫూర్తిదాయకం..**
**-ఓంకార్ ఆశయసాధనకు నేటితరం ఉద్యమించాలి**
**-ఎంసిపిఐ(యు) నల్లబెల్లి మండల కార్యద్శి దామా సాంబయ్య...**




**తరంగాలు/నల్లబెల్లి:**
కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ ఆశయాలను కొనసాగిస్తామని ఎంసిపిఐ(యు) నల్లబెల్లి మండల కార్యద్శి దామా సాంబయ్య అన్నారు.బుధవారం నల్లబెల్లి మండలం లెంకాలపల్లి గ్రామంలో ఎంసిపిఐ(యు) మండల కార్యదర్శి దామ సాంబయ్య ఆధ్వర్యంలో మండల సహాయ కార్యదర్శి మార్త నాగరాజు అధ్యక్షతన ఎంసిపిఐ( యు ) వ్యవస్థాపకులు ఎర్రజెండా ముద్దుబిడ్డ కష్టజీవుల అభిమాన నాయకుడు అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ 16వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దామ సాంబయ్య మాట్లాడుతూ అమరజీవి మద్దికాయల ఓంకార్ తన జీవిత కాలమంతా కష్టజీవుల పక్షాన నిలబడి దొరలు, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్మించారని తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నిజాం సర్కారుకు ఎదురొడ్డి పోరాడిన గొప్ప కమ్యూనిస్టు ఉద్యమ కారుడని అన్నారు. అమరజీవి ఓంకార్ 16వ వర్ధంతి ని రాష్ట్రవ్యాప్తంగా జరుపుతున్నామని, అలాంటి మహానేత చరిత్ర నేటి తరం రాజకీయ నాయకులకు ఆదర్శనీయమని అన్నారు. ఓంకార్ ఆశయాల సాధనకు నేటితరం ఉద్యమించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకన్ మెంబర్స్, ఓంకార్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## కురవి పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

**-విద్యార్థులకు అవగాహన కల్పించిన సీఐ సర్వయ్య**




**తరంగాలు/కురవి :**



పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా కురవి పోలీస్ స్టేషన్లో బుధవారం ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ విధి నిర్వహణలో అమరులైన పోలీసుల యొక్క త్యాగాల గురించి సీఐ సర్వయ్య విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు పోలీస్‌స్టేషన్‌లో ఉండే రిసెప్షన్ వ్యవస్థ, కేసు డైరీలు, స్టేషన్‌లో ఉపయోగించే ఆయుధాలు, విధులు, షీటీమ్స్, సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ అనిత, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా సైబర్ సెల్ డిఎస్పి ఫణిందర్ శర్మ**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
అంతర్జాల వినియోగం తప్పనిసరి అయిన పరిస్థితులలో బాలలు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా సైబర్ సెల్ డిఎస్పి ఫణిందర్ శర్మ హెచ్చరించారు. స్కోప్ ఆర్డి ఆధ్వర్యంలో చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ వారి సహకారంతో స్థానిక డిపో రోడ్ లో గల సాహితీ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్ అంతర్జాలం ఇంటర్నెట్ తదితరాలు నిత్యవసరాలుగా మారిన ఈ ఆధునిక డిజిటల్ ప్రపంచంలో మిమ్మల్ని మీరు ఆన్లైన్ మోసాల నుండి కాపాడుకోవాలి అంటే పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు సాంకేతిక పరిజ్ఞానాన్ని మనకంటే ముందుగానే అందుపుచ్చుకొని సైబర్ నేరగాళ్లు అమాయకులపై మహిళలపై బాలబాలికలపై దాడి చేస్తూ మోసం చేస్తున్నారని అన్నారు.మనకు లేనిపోని ఆశను చూపించి మన యొక్క వ్యక్తిగత వివరాలు బ్యాంక్ అకౌంట్ వివరాలు మన డేటాను తస్కరించి తర్వాత మనల్ని బ్లాక్మెయిల్ చేస్తున్నారని అటువంటి మోసాల బారిన పడకుండా ఉండాలంటే అనవసరమైన లింకులను ఏపీకే ఫైల్లను క్లిక్ చేయవద్దని హేతువు పలికారు అవసరమైనప్పుడు మాత్రమే అంతర్జాలాన్ని వినియోగించడం ఎవరైనా ఫోన్ చేస్తే వెంటనే మన వివరాలను చెప్పకుండా వారి గురించి ఆరా తీయడం అనుమానాస్పదంగా అనిపిస్తే కాల్ కట్ చేయడం పదేపదే విసిగిస్తే వెంటనే ఆన్లైన్ మోసాలకు కోసం ప్రత్యేకంగా ప్రభుత్వ ఏర్పాటు చేసిన 1930 నెంబర్ కు డయల్ చేసి సహాయం పొందాలని తెలిపారు.బాలబాలికలు ఆన్లైన్ గేమ్లు సామాజిక మాధ్యమాలు అయిన ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ వాట్సప్ లను వినియోగించడం తగ్గించి పుస్తకం చేతబట్టి బంగారు భవిష్యత్తు వైపు అడుగులు వేయాలని ఎదవ పలికారు మరో ముఖ్య అతిథి బాలల సంక్షేమ కమిటీ సభ్యులు లింగయ్య మాట్లాడుతూ ప్రస్తుతము బాల బాలికలు చదువుపై కంటే మొబైల్ ఫోన్ ఇంటర్నెట్ సామాజిక మాధ్యమాల వైపు ఆకర్షితులై చదువుపై అనాసక్తిని పెంచుకుంటున్నారని ఇది ఎంత మాత్రమూ దేశానికి మంచిది కాదని ఆందోళన చెందారు భావి భారత పౌరులైన బాలలంతా జాతీయ నాయకుల యొక్క జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని చక్కగా చదువుకొని మంచి పరిజ్ఞానాన్ని సంపాదించి దేశ సేవ సామాజిక సేవ చేసి తల్లిదండ్రులకు దేశానికి మంచి పేరు తేవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.బాల బాలికలకు సంబంధించినటువంటి ఏ సమస్యలనైనా తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించి వారికి రక్షణ కల్పిస్తామని కోరారు బాలలకు సంబంధించిన సమస్యలు ఏవైనా చైల్డ్ లైన్ 1098 కు ఫోన్ చేసి తెలపాలన్నారు. సాహితీ కళాశాల ప్రధానాచార్యులు నిమ్మకాయల తిరుపతయ్య మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు చదువుతోపాటు మానవతా విలువలు క్రమశిక్షణ పెద్దల పట్ల గౌరవం సామాజిక సేవ తదితరాలను కూడా గురుతల బాధ్యతగా నేర్పిస్తున్నామని తమ కళాశాల విద్యార్థులందరూ మంచి ఉన్నత స్థానాల్లో ఉండేలా తీర్చిదిద్దుతున్నామని ఈ కార్యక్రమం తమ కళాశాలలో ఏర్పాటు చేసినందుకు సంతోషం వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో ఎస్సై రంజిత్ కుమార్,యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ బాధ్యులు నరసింహారావు, షీ టీం బాధ్యులు యశోద,స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కె సుజాత,యూత్ అంబాసిడర్ ఐశ్వర్య, కళాశాల అకాడమిక్ డైరెక్టర్ తిరుపతయ్య, యాజమాన్యం కే.నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ వెంకన్న, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 5వ సారి ఏ నెగిటివ్ రక్తదానం చేసిన

**-వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ మాడిశెట్టి తిరుపతి**



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్ :**
హనుమకొండ జిల్లా,ఆత్మకూరు మండలం , మల్కపేట్ గ్రామానికి చెందిన మాడిశెట్టి కోమనీల-రాజులు దంపతుల కుమారుడు హనుమకొండ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో విధులు నిర్వహిస్తున్న వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ మాడిశెట్టి తిరుపతి ప్రతిమ రిలీఫ్ హాస్పిటల్ ఆరేపల్లి హనుమకొండలో చికిత్స పొందుతున్న లక్ష్మి నర్సయ్య కు అత్యవసరంగా ఏ నెగిటివ్ రక్తం అవసరం ఉండగా , ఏ నెగిటివ్ రక్తం దొరకక ఇబ్బంది పడుతూన్న కుటుంబ సభ్యులు బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నెరాజు ( స్విమ్మర్ రాజు )ను సంప్రదించారు.వెంటనే ఏ నెగిటివ్ రక్తదాత వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ మాడిశెట్టి తిరుపతి కి సమాచారం ఇచ్చిన వెంటనే స్పందించి , తెలంగాణ బ్లడ్ సెంటర్ హనుమకొండ కు వెళ్ళి 5వ సారి రక్తదానం చేయడం జరిగింది.రక్తదానం చేసిన పోలీస్ కానిస్టేబుల్ మాడిశెట్టి తిరుపతి ను పోలీసు ఉన్నతాధికారులు ఆర్.ఐ శ్రీనివాస్,ఆర్.ఎస్సై రమేష్ , కిరణ్,వేణు,మహేందర్ యాదవ్,సుదర్శన్ , రాంబాబు,బ్లడ్ డోనర్,బ్లడ్ మోటివేటర్ వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ),యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్,కానిస్టేబుల్ బొట్టు కమలాకర్,కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్,అలువల పృథ్వీ,ఉప్పరపల్లి రాజ్ కుమార్,పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా,తూనం రాము,బిటుకూరి యాకయ్య లు అభినందించారు.

## విద్యార్థుల పట్ల ప్రభుత్వం వివక్షతను విడనాడాలి

**-ఫీజు బకాయిలు స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ కోసం రోడ్డెక్కిన విద్యార్థులు**
**-ఫీజులు విడుదల చేయకపోతే చదువులు కొనసాగేదెలా**
**-తక్షణమే చెల్లించాలి లేనియెడల దశలవారి పోరాటాలు ఉధృతం**
**-విద్యార్థుల పట్ల వివక్ష చూపిన ప్రభుత్వాలు మనుగడ సాధించలేదు.**
**-ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తత**
**-పోలీసులకి నాయకులుకు మధ్య తోపులాట.**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
విద్యార్థుల పట్ల వివక్ష చూపిన ప్రభుత్వాలు మనుగడ సాధించలేదని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు రామకృష్ణ పేర్కొన్నారు.బుధవారం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో వేలాదిమంది విద్యార్థులతో భారీ ప్రదర్శన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు కలెక్టరేట్లోకి చోచ్చుకు పోయేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులకి విద్యార్థులకు మధ్యల తోపులాట జరిగి స్వల్ప ఉద్రిక్తత ఏర్పడింది.ఈ సందర్భంగా ఇటికాల రామకృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ నాన్ ప్రొఫెషనల్ 2000 కోట్లు ప్రొఫెషనల్ 4000 కోట్లు గాను పెండింగ్ ఉపకార వేతనాలు ఉన్నాయని,2021 -22 ప్రభుత్వం విడుదల చేసిన బకాయలు 30 శాతం 2022 -23 గాను 20 శాతం,2023 -24 మొత్తం. బకాయిలు ఉండడంతో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు నిర్వాదిక బంద్ నిర్వహించారు. పభుత్వం పేద విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమను కనబరుస్తుందని విమర్శించారు.ఇప్పటికే గత మూడు ఏళ్లుగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.ఈ విద్యా సంవత్సరం నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందని, అన్నారు 2024, 2025 విద్యా సంవత్సరం గాను ఇప్పటివరకు స్కాలర్షిప్ ఈపాస్ ఆన్లైన్ డేట్ ప్రభుత్వం ఇవ్వలేదు కానీ బీసీ స్కాలర్షిప్స్ 1500 కోట్లు రిలీజ్ చేస్తున్నామని చెప్పిందన్నారు. స్కాలర్షిప్స్ ఆన్లైన్ డేట్ ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం రిలీజ్ చేసిన 1500 కోట్ల బీసీ స్కాలర్షిప్స్ ఉపకార వేతనాలు ఏమయ్యాని ప్రశ్నించారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 200 కోట్ల రూపాయలు పెండింగ్ బకాయిలు ఉండడంతో విద్యార్థల తీవ్రఇబ్బందులు పడుతున్నారు తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పిజి రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయకపోతే మంత్రులు ఇల్లు ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ సహాయ కార్యదర్శులు ఎస్.కె నాగులమేర ,మధు,శివ నాయక్, జిల్లా నాయకులు మనోజ్ రాకేష్ ప్రతాప్ గోపి రోహిత్ గోపి సాయి నరేష్ అయ్యప్ప నరేష్ వెంకటేష్ ఉపేందర్ రవి గణేష్. తదితరులు పాల్గొన్నారు.

## బెల్టు షాపులను రద్దు చేయాలి.....






**-నిబంధనలు పాటించని వైన్ షాప్ పై చర్యలు తీసుకోవాలి..**
**-ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకపోవడంలో అనేక అనుమానాలకు తావిస్తుంది..**
**-ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యం వల్లే బెల్ట్ షాపులు, వైన్ షాపుల యజమానులు రెచ్చిపోతున్నారు**
**-ఇష్టానుసారంగా మద్యం పేరుతో దందా చేస్తున్న వైన్స్ బెల్ట్ షాపులు...**

**తరంగాలు/ పరకాల**
పరకాల నియోజకవర్గలో ఎక్సైజ్ శాఖ పరిధిలోని దామెర, ఆత్మకూరు, పరకాల, శాయంపేట మండలాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపుల నిర్వహన జరుగుతూ మద్యంను అధిక రేట్లకు అమ్ముతూ దోచుకుంటున్న బెల్టు షాపులపై చర్యలు తీసుకొని వాటిని మూసివేయాలని, నిబంధనలు పాటించని వైన్ షాప్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సిపిఎం) ఆధ్వర్యంలో పరకాల లోని ఎక్సైజ్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ జబ్బర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు డి తిరుపతి మాట్లాడుతూ. మండలాల్లో వైన్ షాపు నిర్వాహకులు సిండికేట్గా ఏర్పడి అక్రమ దందా చేస్తున్నారని, బెల్టు షాపులను ప్రోత్సహిస్తూ అధిక ధరలకు మద్యాన్ని అమ్ముతూ దోచుకుంటున్నారు, వైన్స్ షాపుల్లో కొన్ని బ్రాండ్లకు కృత్రిమ కొరతను సృష్టిస్తూ, బెల్ట్ షాపులకు సప్లై చేస్తున్నారు. వైన్ షాపులో యజమానిలు అధిక ధరలకు బెల్టు షాపులకు మద్యం సరాపార చేయడం బెల్టు షాపులు వాటిపై రేట్లు పెంచి అమ్మడం జరుగుతున్న ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకపోవడంలో అనేక అనుమానాలకు తావిస్తుందని, అధికారుల నిర్లక్ష్యం వల్లే బెల్ట్ షాపులు వైన్ షాపులు యజమానులు రెచ్చిపోయి ఇష్టానుసారంగా మద్యం వ్యాపారం చేస్తున్నారని, గతంలో అనేకసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని, వైన్ షాపులకు పర్మిట్ రూములకు అనుమతులు ఇస్తే బార్లను మించి పోతున్నారని, తినుబండారాల్లో నాణ్యత పాటించడం లేదు శుభ్రత పాటించడం లేదు, అధికారుల పర్యవేక్షణ లేదు. ఇష్టానుసారంగా మద్యం పేరుతో దందా చేస్తున్న వైన్ షాపులపై చర్యలు తీసుకొని, బెల్టు షాపులను రద్దు చేయాలని ఎక్సైజ్ ఎస్ ఐ, సి ఐ లకు తిరుపతి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్, నాయకులు మడికొండ ప్రశాంత్, కే ప్రవీణ్, అనిల్, కుమార్ లు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులు పూర్తి చేయాలి

**-మొద్దులగుడెంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో**
**-ఎస్ఎఫ్ఐ నాయకుల నిరసన**




**తరంగాలు /కురవి:**
సీరోల్ మండలం మొద్దులగుడెం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో పెండింగ్లో ఉన్న మన ఊరు -మనబడి పనులు పూర్తి చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలోని డైనింగ్ ఆల్,వంటగది నిర్మాణం ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కలెక్టర్ రివ్యూ మీటింగ్ లు నిర్వహించినా కూడా జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో పనులు పూర్తి కాకపోవడం బాధాకరమన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కో -కన్వీనర్ గంధసిరి జ్యోతిబసు,కన్వీనింగ్ కమిటీ సభ్యులు కొలిపాక వీరేందర్, నాయకులు ప్రశాంత్,నికిత, పూజ,రాకేష్, రమేష్,వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:**



పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మట్టెవాడ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఐఎంఏ హాలులోఎంజియం రక్తనిది సహకారంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.మట్టెవాడ, ఇంత జరుగంజ్ ,మిల్స్ కాలనీపోలీస్ స్టేషన్ల పరిధిలోని యువకులు,పోలీస్ అధికారులు ఉత్సాహంగా ఈ రక్తదాన శిభిరంలో పాల్గోని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.అనంతరం రక్తదానం చేసిన రక్త దాతాలను డీసీపీ షేక్ సలీమా అభినందించి,వారికి సర్టిఫికెట్లు,పండ్లు,హెల్తీ డ్రింక్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో వరంగల్ ఏసిపి నందిరాం నాయక్,ఇన్స్స్పెక్టర్లు తుమ్మ గోపి,సుకూర్,వెంకటరత్నం ,యం.జి.యం రక్తనిది ఇంచార్జ్ మేరీ,ఎస్.ఐ లు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై సిఐ అత్యాచారయత్నం

**-సీఐ రవికుమార్ పై పోక్సో కేసు నమోదు**

**తరంగాలు /వరంగల్ క్రైమ్**
సమాజంలో బాధ్యత కలిగిన పోలీస్ శాఖలో పనిచేస్తూ కంచె చేను మేసిన చందంగా పక్కింట్లో ఉన్న బాలికను అత్యాచార యత్నం చేశాడు ఓ పోలీస్ అధికారి. ప్రజలను కాపాడాల్సిన రక్షకభట అధికారి ఓ మైనర్ బాలికపై అత్యాచారం యత్నం చేసిన దుర్ఘటన వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు, కాజీపేట పోలీసుల కథనం ప్రకారం.. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈస్ట్ జోన్లో వరంగల్ నగరానికి అనుకొని ఉన్న పోలీస్ స్టేషన్లో ఇన్స్పెక్టర్గా కొంతకాలం క్రితం పనిచేసి ప్రస్తుతం ఐజి కార్యాలయానికి అటాచ్మెంట్లో ఉన్న సీఐ రవికుమార్ ఓ మైనర్ బాలికను అత్యాచారయత్నం చేయడంతో బాలిక తల్లిదండ్రుల సహాయంతో కాజీపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది.కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని వడ్డేపల్లి ప్రాంతంలోని కేయుసి 100 ఫీట్ల రోడ్డున అనుకుని ఉన్న అపార్ట్మెంట్లో నివాసం ఉంటున్న ఆ సీఐ ఇంట్లో ఎవరు లేని సమయంలో బాలికపై అత్యచారయత్నం చేయగా భాలిక తప్పించుకొని వెళ్లి తల్లిదండ్రులకు విషయం తెలుపడంతో వారు వెళ్లి కాజీపేట పోలీస్ స్టేషన్లో లో ఫిర్యాదుచేశారు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు సీఐ రవికుమార్ పై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కాజీపేట సిఐ సుధాకర్ రెడ్డి తెలిపారు. నిందితుడైన సీఐ గతంలో సెంట్రల్ జోన్ పరిధిలోని మడికొండ పోలీస్ స్టేషన్ లోనూ కొంతకాలం సిఐ గా బాధ్యతలు



నిర్వహించారు. ఈ సంఘటన వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ వర్గాల్లో సంచలనం సృష్టించింది. పూర్తి దర్యాప్తు అనంతరం వివరాలు వెల్లడిస్తామని కాజీపేట సీఐ సుదాకర్ రెడ్డి తెలిపారు. హనుమకొండ,ప్రశాంత్ నగర్ లోని ఒక ఆపార్ట్ మెంట్ లో ఒంటరిగా ఉన్న 16 ఏళ్ల బాలికపై సీఐ రవికుమార్ అత్యాచార యత్నానికి పాల్పడ్డారు. సదరు సీఐ నుంచి తప్పించుకున్న బాలిక సమాచారాన్ని తల్లిదండ్రులకు చెప్పడంతో వారు దీంతో సదరు సీఐపై కాజీపేట పోలీసులు పొక్సా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే మామునూర్ సీఐగా గత కొంత కాలంగా పనిచేసిన రవికుమార్ ఇటీవలనే నార్త్ జోన్ ఐజీ అటాచ్ గా బదిలీపై నగరానికి వచ్చారు.

# ఖమ్మం జిల్లా సకల ప్రభుత్వ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం





**-వన సమారాధన విజయవంతం చేయండి**
**-ఉద్యోగ కుటుంబ సభ్యులందరికీ ఆత్మీయ ఆహ్వానం**
**-స్థలం:చెరుకూరు వారి మామిడి తోట గొల్లగూడెం ఖమ్మం**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ఖమ్మం జిల్లా సకల ప్రభుత్వ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం తరపున జరిగిన ప్రెస్ మీట్ లో ఖమ్మం జిల్లా సకల ప్రభుత్వ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన పోస్టర్ను ఆవిష్కరించారు. నవంబర్ 3వ తారీఖున ఘనంగా వన సమారాధన ఘనంగా వేలాదిమందితో నిర్వహించనున్నారు.కార్తీకమాసం అనగానే వనభోజనాల హడావుడి మొదలవుతుంది నిత్యము నాలుగు గోడల మధ్య అనేక ఒత్తిళ్లతో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఉద్యోగ సోదర, సోదరీమణులందరికీ వారాంతములో ఉల్లాసంగా గడపటానికి వనములో ఔషధ ప్రాయమైన ఉసిరి చెట్టు కింద భోజనం చేయడం ఆరోగ్యానికి మంచిది. ఈ కార్తీకమాస వనభోజనాలు స్నేహాన్ని కుటుంబాన్ని బంధువులను సమైక్యతను పెంపొందిస్తాయి. దయనందిన జీవితంలో ఎదురయ్యే మానసిక ఒత్తిళ్లకు దూరంగా కులాలకు మతాలకు అతీతంగా ఖమ్మం జిల్లాలోని అన్ని శాఖలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు కుటుంబ సభ్యులందరితో కలిసి గతంలో ఆనందోత్సవాల మధ్య కుటుంబాలు నివసించి సంతోషాన్ని జరుపుకోవడం జరిగింది. ఈ వనభోజనాలను ఉద్యోగుల కంటే కుటుంబ సభ్యులలోని పిల్లలు ఎక్కువగా ఆనందిస్తారు. ఆటపాటలతో పిల్లలు కేరింతలు కొడుతూ వారి సంతోషాన్ని వ్యక్తపరుస్తారు. కనుక నవంబర్ మూడో తారీకు ఆదివారం చెరుకూరి వారి మామిడి తోటలో జరిగే ఖమ్మం జిల్లా సకల ఉద్యోగుల కార్తీకమాస వన సమారాధనకు ఉద్యోగ సోదర సోదరీమణులందరూ ప్రత్యేకంగా, గౌరవ పెన్షనర్స్, పెద్దలైన సీనియర్ సిటిజన్స్, ముస్లిం మైనారిటీస్, క్రిస్టియన్ మైనారిటీస్, జైన్,బౌద్ధ, పార్సి, ఉద్యోగులు సకల కుటుంబ సమేతంగా విచ్చేసి, ఖమ్మం జిల్లాలోని ఉద్యోగుల ఐక్యతను, సౌభ్రాతృత్వాన్ని, చాటుదామని తెలంగాణలోని అన్ని జిల్లాలకు ఆదర్శంగా నిలుద్దామని తెలియజేస్తూ మిమ్ములను సాదరంగా ఆహ్వానిస్తున్నారు. ఇంకా టీఎనటీజీవోస్, టీజీవోస్, విద్యాశాఖ, ఉపాధ్యాయులు, ఇంటర్మీడియట్ డిగ్రీ పీజీ విద్య ,సాంకేతిక విద్య, రెవెన్యూ ,పంచాయతీరాజ్, అధ్యాపకులు, ఆచార్యులు,నాలుగవ తరగతి ఉద్యోగులు, ప్రభుత్వ డ్రైవర్లు, వ్యవసాయం, ఉద్యాన, చేనేత పట్టు, మార్కెటింగ్, గిడ్డంగులు, జ్యుడీషియల్, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, వినియోగదారుల ఫోరం, టీచింగ్ డాక్టర్స్, డాక్టర్స్, అన్ని శాఖల ఇంజనీర్స్, ఖనజా శాఖ, ఎలక్షన్ సెల్ ,మైనారిటీ సంక్షేమ శాఖ, ఉపాధి కార్యాలయం, జర్నలిస్టులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా, టి జి ఆర్టీసీ, రవాణా శాఖ, అగ్నిమాపకం, విపత్తుల సహాయం, పోలీస్, జైలు ,ఎక్సైజ్ ,డిసిసిబి ,డీసీఎంఎస్, మున్సిపల్ శాఖ, మున్సిపల్ కార్మికులు, సివిల్ సప్లై ,అటవీశాఖ ,చీఫ్ ప్లానింగ్ ,టూరిజం ,మీసేవ, వైద్య అండ్ ఆరోగ్య ,వైద్య విధాన పరిషత్ ,మెడికల్ ఎడ్యుకేషన్, ఆరోగ్యశ్రీ ,104 108, ఆశా కార్యకర్తలు, ఆయుష్ ,యోగ ,ప్రకృతి యునాని సిద్ధి, హెూమియోపతి, డ్రగ్ కంట్రోల్, సమాచార పౌర సంబంధాలు, పశు సంవర్ధక ,గోపాలమిత్ర ,మత్స్యశాఖ, కస్తూరిబా, సిఆర్టి, పిటిఐ, ఎంఐఎస్, సిఆర్పి ఐడి ,మోడల్ రెసిడెన్షియల్, స్కూల్స్ ,వీఆర్ఏ ,ఎన్ఎంఆర్, వర్క్ చార్టెడ్ ,రేషన్ డీలర్స్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, అంగన్వాడీ టీచర్స్, బాలల సంరక్షణ ,ఉపాధి హామీ సిబ్బంది ,గ్రామీణ అభివృద్ధి శాఖ, సిఆర్పి, గ్రామపంచాయతీ సిబ్బంది, సెర్ఫ్ (ఐకెపి) ,కార్మిక శాఖ, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్, నీటిపారుదల, మిషన్ భగీరథ ,ఐడిసి ,పబ్లిక్ హెల్త్ ,మున్సిపల్ ,ఇంజనీరింగ్, ఐటిఐ ,ఇన్స్పెక్టర్ ఆఫ్, ఫ్యాక్టరీస్, టౌన్ ప్లానింగ్, డి టి సి పి, పబ్లిక్ సెక్టార్, బ్యాంకింగ్ ,రైల్వే పోస్టల్ ,టెలికాం ,ఎఫ్ సి ఐ ,ఎల్ ఐ సి ,ప్రభుత్వ భీమా సంస్థలు సహకార శాఖ, హౌస్ బిల్డింగ్ కు ఆపరేటివ్, ఎలక్ట్రిసిటీ ,ఎన్పీడీసీఎల్ ,ట్రాన్స్కో అండ్ జెన్కో ,సైనిక సంక్షేమ శాఖ, మాజీ సైనికులు, దేవాదాయ శాఖ, ల్యాండ్ సర్వే, యోజన క్రీడా శాఖ, వెనుకబడిన షెడ్యూల్, గిరిజన సంక్షేమం ఎస్సీ ఎస్టీ బీసీ కార్పొరేషన్లు ,వికలాంగుల సంక్షేమ శాఖ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, రోడ్లు భవనాలు, ఘనులు పరిశ్రమలు ,భూగర్భ జల శాఖ, ఆడిట్ విభాగం, ఉపాధి కల్పన ,వాణిజ్య పన్నుల శాఖ, గ్రంథాలయ శాఖ, తూనికల కొలతల శాఖ, ఆర్థిక శాఖ, పనులు అండ్ ప్రాజెక్ట్స్, విభాగం పే అండ్ అకౌంట్స్ ,విభాగం ఎన్సిసి, వాతావరణ శాఖ ,దూరదర్శన్ ,మొదలగు వారందరినీ ప్రేమతో ఆహ్వానిస్తూ ఉన్నాం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా! తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, గౌరవ అతిథులు పార్లమెంటు సభ్యురాలు గారపాటి రేణుకా చౌదరి, పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి, శాసనమండలి ఉపాధ్యక్ష సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడి, గ్రాడ్యుయేట్ శాసలమండలి సభ్యులు వరంగల్ ఖమ్మం నల్లగొండ తీన్మార్ మల్లన్న, వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, ఖమ్మం మున్సిపల్ మేయర్ పునుకొల్లు నీరజ, తెలంగాణ ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయబాబు, తెలంగాణ గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు, తెలంగాణ హస్తకళ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, తెలంగాణ బిసి ఆర్థిక సంస్థ కార్పొరేషన్ చైర్మన్ పూర్తి శ్రీకాంత్ గౌడ్, డిసిసిబి ఖమ్మం జిల్లా చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, ఖమ్మం డీసీఎంఎస్ చైర్మన్ కొట్యాల శ్రీనివాసరావు, తదితర నాయకులు పాల్గొంటారు. మరెన్నో క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలు ఉన్నాయి.విశిష్ట అతిథులు ముజమ్మిల్ ఖాన్ ఖమ్మం జిల్లా కలెక్టర్ అండ్ జిల్లా మెజిస్ట్రేట్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ప్రత్యేక అతిథులు మారెం జగదీశ్వరరావు చైర్మన్ పీజీ ఏ జె ఏ సి,ఏలూరి శ్రీనివాసరావు జనరల్ సెక్రెటరీ టిజిఈజెఏసి, సభ కార్యక్రమాలు ఉదయం 9 గంటలకు శివపార్వతులకు ఉసిరి చెట్టుకు పూజా కార్యక్రమాలు, 9 గంటల 30 నిమిషాలకు పెద్దలకు ఆహ్వానం, 10 గంటలకు పిల్లలకు మహిళలకు ఆటలు, 10 గంటల 30 నిమిషాలకు సాంస్కృతిక కార్యక్రమాలు, 11 గంటలకు విందు భోజన కార్యక్రమాలు, మరెన్నో సాంస్కృతిక కార్యక్రమాలు కలవు బస్సు సౌకర్యములు ఉదయం ఎనిమిది గంటల నుండి ప్రారంభమవుతాయి

1) టీఎన్జీవోస్ కాలనీ, ఏదులాపురం ఈ బ్లాక్ నాలుగో తరగతి ఉద్యోగుల కాలనీ వారికి ఏదులాపురం పెట్రోల్ బంక్ వద్ద నుండి బస్సులు ప్రారంభమవుతాయి.

2) టీఎన్జీవోస్ కాలనీ దానవాయిగూడెం డి బ్లాక్ కాలనీ దేవాలయం వద్ద నుండి

3) కోదాడ క్రాస్ రోడ్, శ్రీనివాస్ నగర్ అయ్యప్ప స్వామి గుడి దగ్గర నుండి

4) బోనకల్ రోడ్డు శ్రీరామ్ హిల్స్ గేటు దగ్గర నుండి

5) ఇల్లందు రోడ్డు బల్లెపల్లి నిర్మల స్కూలు వద్ద నుండి

6) వైరా రోడ్ వి ఆర్ కె సిల్క్స్ ఇందిరానగర్ స్టేజి మమతా హాస్పిటల్ రోడ్డు వద్ద నుండి బస్సు సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయడము జరిగినది. ఇట్టి ఘనమైన కార్యక్రమంలో వేలాదిమంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మనవి చేస్తున్నాము.

# వెలుగుమట్ల అర్బన్ పార్క్ కు సందర్శకులు పెంచేలా చర్యలు

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-బస్ స్టాప్ నుంచి పార్క్ కు మిని బస్ నడిపే ప్రతిపాదన పరిశీలించాలి**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ఖమ్మం వెలుగుమట్ల అర్బన్ పార్క్ కు సందర్శకుల సంఖ్య పెంచే దిశగా వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్,వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ తో కలిసి పరిశీలించారు.కమాండర్ జీపులో సుమారు 4 కిలోమీటర్ల మేర పరిధి గల వెలుగు మట్ల అర్బన్ పార్కులో ప్రయాణించి గోల్డెన్ ఓరియల్ టవర్ ఎక్కి పార్క్ చుట్టుపక్కల కలెక్టర్ పరిశీలించారు.ప్రతి రోజు పార్కుకు ఎంత మంది సందర్శకులు వస్తున్నారని,ఎంత ఆదాయం సమకూరుతుంది,పార్క్ నిర్వహణకు అవుతున్న ఖర్చు మొదలగు వివరాలను జిల్లా అటవీ అధికారిని అడిగి తెలుసుకున్నారు.పార్క్ లో ఉన్న సౌకర్యాలు మొదలగు వివరాలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...వెలుగు మట్ల అర్బన్ పార్క్ లో యోగా షెడ్,పిల్లల ఆట స్థలం,రాశీ,కార్తిక నక్షత్ర వనం,ఓపెన్ జిమ్,ల్యాండ్ స్కేప్ గార్డెన్,బటర్ ఫ్లై గార్డెన్,పాండ్,సైక్లింగ్ షెడ్,అడ్వెంచర్ స్పోర్ట్స్,వాచ్ టవర్ లను సరిగ్గా వినియోగిస్తూ సందర్శకులను ఆకర్షించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.వెలుగు మట్ల అర్బన్ పార్క్ ను ప్రభుత్వ పాఠశాలల పిల్లలు సందర్శించి ఆహ్లాదంగా గడిపేలా కార్యక్రమం తయారు చేస్తామని అన్నారు.పార్క్ కు సందర్శకుల సంఖ్య పెంచే దిశగా వినూత్న కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళిక తయారు చేయాలని అన్నారు. సైక్లింగ్, ఓపెన్ జిమ్,అడ్వెంచర్ యాక్టివిటీస్ వంటివి పెంచాలని అన్నారు.బస్ స్టాప్ నుంచి వెలుగు మట్ల అర్బన్ పార్క్ వరకు మిని బస్ నడిపే ప్రతిపాదన పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య,జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్,ఎఫ్.డి.ఓ.వి.మంజుల,ఎఫ్.ఆర్.ఓ. జి.నాగేశ్వర్ రావు,ఖమ్మం టాస్క్ ఫోర్స్ ఎఫ్.ఆర్.ఓ.పి.శ్రీనివాస్ రావు, టీం మెంబర్లు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పైన రెచ్చిపోతే పార్టీ నుండి బహిష్కరిస్తాం

**-ఏపి సీఎం చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**



**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో**

జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన, దాడులకు పాల్పడిన పార్టీ నుంచి బహిష్కరిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వారి వారి పార్టీ కార్యకర్తలకు వార్నింగ్ ఇచ్చారు.జర్నలిస్టులను ఎవరైనా ఇబ్బంది పెట్టాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అది ఏ పార్టీకి చెందిన వారైనా సరేనని సీఎం చంద్రబాబు నాయుడు తీవ్రంగా హెచ్చరించారు.పవన్ కళ్యాణ్ ఇటీవల జర్నలిస్టులపై కొన్ని సంఘటనలు జరిగిన నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు,పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అందను బట్టి ఏపీ సీఎం స్పందించారు. ఈ సందర్భంలో సానుకూలంగా స్పందించడం తో జర్నలిస్ట్ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేసారు.

## నేక్కొండ పట్టణంలో సాక్షి విలేకర్ నూతన గృహప్రవేశం.



**తరంగాలు / నర్సంపేట ఆర్సీ :-**

నెక్కొండ పట్టణానికి చెందిన సాక్షి విలేకరి కుడికాల సుధాకర్ సర్ నూతన గృహప్రవేశానికి విచ్చేసి శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి కుసుమ చెన్నకేశవులు,మెట్టు నరసింహారెడ్డి, బత్తుల సుబ్బారెడ్డి,ఎండి అన్వర్ పాషా,గుంటుపల్లి ప్రభాకర్ రావు మూసిన శ్రీనివాస్ ఆంధ్ర ప్రభ విలేకరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీకి వాసిరెడ్డి పద్మ రాజీనామా



**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో**

వైసీపీకి వాసిరెడ్డి పద్మ రాజీనామా చేశారు. కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా వుంటూ అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ టికెట్ ఆశించిన పద్మకి ఆశించినంత ఫలితం దక్కలేదని, వైసీపీ హయాంలో మహిళా కమిషన్ చైర్పర్సన్గా బాధ్యతలు వహించింది.జగన్ విధానాలను విమర్శిస్తూ రాజీనామా లేఖలో ఆరోపణలుగుడ్ బుక్ పేరుతో మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారు.కార్యకర్తల కోసం గుడ్ బుక్ కాదు..గుండె బుక్ కావాలిజగన్‌వి అప్రజాస్వామిక పద్ధతులు, నియంతృత్వ ధోరణి సమాజం పట్ల, పాలనలో..పార్టీని నడపడంలో జగన్ బాధ్యతగాలేరు-వాసిరెడ్డి పద్మ విమర్శించారు. ఈ కారణాన్ని బట్టి వైసీపీకి రాజీనామా చేస్తున్నానని స్పష్టం చేశారు.

## ఏపీలో దారుణమైన పరిస్థితులు

**మాజీ సీఎం వైఎస్ జగన్**



**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో**

ఏపీలో రోజురోజుకు మహిళలపై అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయని మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తెలుగుదేశం ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.గుంటూరు జి జి హైసి లో సహానా కుటుంబాన్ని ఓదార్చారు. రాష్ట్రంలో దారుణమైన పరిస్థితులు ఉన్నాయి. శాంతిభద్రతలు ఎలా దిగజారాయో ఈ ఘటన చూస్తే తెలుస్తోంది.మేం అధికారంలో ఉంటే మహిళలకు భద్రత ఉండేది. దిశ యాప్ ద్వారా ఆపదలో ఉన్న మహిళలకు అండగా నిలిచాం.స్థానిక ఎంపీతో కూడా నిందితుడు సన్నిహితంగా ఉన్నాడని ఆరోపించారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# గ్రామాల అభివృద్దే ఎన్డీఏ కూటమి లక్ష్యం.

ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య



తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో ఎన్టీఆర్ జిల్లా :
రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా,జగ్గయ్యపేట పట్టణంలోని తాతయ్య నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ...
నియోజకవర్గంలోని 4 మండలాలకు రూ. 17 కోట్ల రూపాయలు నిధులు ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైనట్లు తెలిపారు. నాలుగు మండలాల్లో 40 కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు, 10 కిలోమీటర్లు డ్రైన్ ల నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. జనవరి కల్లా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా ఈనెల 26 నుంచి తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడుతున్నట్లు ముఖ్యంగా సహజ మరణానికి కూడా 5 లక్షలు వర్తించే విధంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ సభ్యత్వం నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.కృష్ణ గుంటూరు జిల్లాల పట్టబద్రులు ఎమ్మెల్సీగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను ఎన్డీఏ కూటమి ప్రకటించినట్లు తెలిపారు. కావున గ్రాడ్యుయేట్ లందరూ తమ ఓటును నమోదు చేసుకొని ఆయన గెలుపు కృషి చేయాలని పిలుపునిచ్చారు. త్వరలోనే నీటి సంఘాల ఎలక్షన్లు జరగబోతున్నట్లు తెలిపారు.త్వరలోనే సొసైటీ ఎలక్షన్ కూడా ఉన్నట్లు చెప్పారు. 2014 నుంచి 2019 వరకు అప్పటి తె.దే.పా గవర్నమెంట్ లో గ్రామాల అభివృద్ధి పూర్తి స్థాయిలో జరిగినట్లు తెలిపారు. అనంతరం వచ్చిన వైకాపా ప్రభుత్వంలో పూర్తిగా నిర్లక్ష్యం వహించినట్లు తెలిపారు. కావున మరల ఎన్డీఏ కూటమిలో అభివృద్ధి బాటల పెద్ద పీట వేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కట్టా వెంకట నరసింహారావు,వడ్లమూడి రాంబాబు,యానాల గోపీచంద్, కానూరి కిషోర్,పొట్టపొంగు బాబురావు, చిట్టూరి సుభాష్, నటుకుల బాబురావు మరియు కూటమీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఫ్యాన్సీ కంగన్ హోల్ ప్రారంభించిన డాక్టర్ వివేక్ పల్లవి






తరంగాలు -మహబూబాబాద్
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మాజీ ఎస్ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి కేలోత్ సాయి కుమార్ అత్యాధునిక హంగులతో సౌందర్య ఫ్యాన్సి కంగన్ హాల్ బుధువారం ప్రారంభించారు. ఫ్యాన్సీ కంగన్ హాల్కు ముఖ్య అతిథిగా కిసాన్ పరివార్ సీఈఓ కుటుంబ సమేతంగా డాక్టర్ వివేక్ పల్లవి ప్రారంభించి బోణీ చేశారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయికి ఎదిగి, అతి పెద్ద షోరూం ఓపెన్ చేయాలి అని, దానికి నా పూర్తి సహాయ సహకారాలు వుంటాయని వివేక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్,కిసాన్ పరివార్ కురవి మండల ఇన్చార్జి శివ వర్మ నాయక్, సీఐటీయు పట్టణ కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న,ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి శాంతి కుమార్, జిల్లా కన్వీనర్ పట్ల మధు,కో - కన్వినర్ సూర్య ప్రకాష్, ఎల్ హెచ్ పిఎస్ నేతలు రాందాస్ నాయక్, కాంగ్రెస్ నేత రాందాస్ నాయక్ పాల్గొన్నారు.

## టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం..

-విద్యార్థులకు అవగాహన కల్పించిన ఇన్స్పెక్టర్ నాగర్జున



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి
మిర్యాలగూడ: పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ నందు బుధవారం ఓపెన్ హౌస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు హాజరై పోలీస్ స్టేషన్ను సందర్శించారు. పోలీసు వ్యవస్థ పని తీరుతో పాటు, ఆపరేషనల్ ఆయుధాలు, డయల్ 100, షీ టీమ్స్, సైబర్ నేరాలు మొదలైన అంశాలపై విద్యార్థులకు పూర్తి వివరాలు అందించారు. ఈ సందర్భంగా టూ టౌన్ ఇన్స్పెక్టర్ నాగర్జున మాట్లాడుతూ, పిల్లలకు పోలీస్ వ్యవస్థపై అవగాహన పెంచడమే లక్ష్యమని, పోలీస్ విధులలో ఉపయోగించే ఆయుధాలు, వాటి పనితీరును చూసి అర్థం చేసుకోవడం విద్యార్థులకు ఒక మంచి అవకాశం అని అన్నారు. ఎస్సై రాంబాబు మరియు పోలీస్ సిబ్బంది కూడా కార్యక్రమంలో భాగస్వామ్యమై, విద్యార్థులకు పోలీస్ విధులు, బాధ్యతలపై చర్చించారు. ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమం విద్యార్థులకు పోలీస్ వ్యవస్థపై అవగాహన పెంచడంతో పాటు, భవిష్యత్‌లో సమాజానికి సేవ చేయాలనే స్పూర్తిని కలిగించిందని విద్యార్థులు చెప్పారు.

# కొనుగోలు కేంద్రాల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలి

-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా







తరంగాలు ప్రతినిధి /వరంగల్:
కొనుగోలు కేంద్రాల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలను ఆదేశించారు. బుధవారం డిసిసిబి సమావేశ మందిరంలో జిల్లా సహకార శాఖ అధికారిణి నీరజ ఆధ్వర్యంలో కొనుగోలు సెంటర్ల ఇంచార్జీ లకు 2024-25 సంవత్సరంలో నిర్వహించనున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ పై పవర్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి ,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, సివిల్ సప్లై అధికారిని సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు నష్ట పోకుండా రైతులు గిట్టుబాటు ధర కల్పించేందుకు కృషి చేస్తామన్నారు.వరి ధాన్యం కొనుగోలు లో గతంలో కంటే ఈ సారి ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి బోనస్ గా 500 చెల్లించే క్రమంలో రైతులు మధ్య దళారులకు అమ్మ కొకుండా ఎక్కువ మొత్తం ప్రభుత్వ కొనుగోలు సెంటర్లకు వచ్చే అవకాశం ఉన్నందున అందుకు అనుకూలంగా కొనుగోలు కేంద్రాల పనిచేసి సిబ్బంది ని పెంచుకొని కొనుగోలు సెంటర్లలో వేరువేరుగా సన్న రకం,దొడ్డు రకంకు వేరు వేరుగా ఏర్పాటు చేయడం జరుగుతుందని, అందుకు సెంటర్ నిర్వాహకులు పకడ్బందీ ఏర్పాట్లు చేయవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల మేరకు 17 శాతం లోబడి ఉన్న తేమ ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాలలో అకాల వర్షాల వల్ల ఏ ఒక్క ధాన్యం గింజ తడవకుండా ఉండేందుకు టార్పాలిన్, ధాన్యాలను తూకం కొలచే యంత్రాలు, తేమశాతం చూసే యంత్రాలు ఇతర అన్ని సౌకర్యాలు కల్పించేందుకు సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 33 రకాల సన్న రకాల వరి ధాన్యాలకు గానూ మన జిల్లాలో 10 నుండి 12 రకాల వరి ధాన్యాన్ని మాత్రమే రైతులు పండించారని, రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ధాన్యాన్ని గుర్తించుటలో ప్రావీణ్యం కలిగి ఉండాలని సెంటర్ ఇన్చార్జిలను ఆదేశించారు. రైతులకు ముందస్తుగా అవగాహన కల్పించి ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలను ముందుగానే గ్రామపంచాయతీలలో ,ముఖ్య కూడలిలో,రచ్చబండ లలో టాంటాములు వేయించి రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారికి సూచించారు. అకాల వర్షాలు వచ్చినట్లయితే ఒక్క ధాన్యం గింజ కూడా తడవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ముందుగానే ఏర్పాట్లు చేయాలని,ఎలాంటి సమస్య రాకుండా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.రైతులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవలసిన బాధ్యతను కలిగి ఉండాలని ఈ సందర్భంగా వారికి గుర్తు చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి అవకతవకలకు పాల్పడినట్లు ఐతే గుర్తించుటకు వీలుగా కొనుగోలు కేంద్రానికి ఒక్కొక్క సెంటర్ కి ఒక్కొక్క నెంబర్ ఉంటుందని, సెంటర్ నెంబర్ ఆధారంగా ఏ సెంటర్లో ధాన్యం సేకరించినట్లు తెలుస్తుందని తెలియజేస్తూ,ప్రభుత్వ నిబంధనల మేరకు తాలు, తేమ శాతం, ఉన్న ధాన్యాన్ని సేకరించాలని అందుకు భిన్నంగా సేకరించిన సెంటర్ ఇంచార్జీ పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈసందర్భంగా అతను కలెక్టర్ సెంటర్ ఇన్చార్జిలను ఆదేశించడమైనది.ఒక్కొక్క కొనుగోలు సెంటర్ కి ఒక్కొక్క ఐడి నెంబర్ తో పాటు, రైతు ఐడి నెంబర్ / డబ్ల్యూ జి యల్ అని గన్ని లా పై స్టెన్సిల్ తో మార్క్ చేయవలసి ఉంటుందని సన్న వడ్ల గన్ని కి ఎరుపు రంగు దారంతో, దొడ్డు రకం వడ్ల గన్ని కి పచ్చ రంగు దారంతో కుట్టి వేరు వేరుగా ఉండేలా చూడాలని అన్నారు.గన్ని బ్యాగ్లు సరిపడా లేనట్లు అయితే ముందే గుర్తించి ఇండెంట్ పెట్టుకోవాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రాల సెంటర్ ఇన్చార్జీలు పాల్గొన్నారు.

# పాడేమోసిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర...







-గంగుల లక్ష్మీనర్సమ్మకు ఎంపీ రవిచంద్ర,మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు,వీ.శ్రీనివాస్ గౌడ్, వేముల ప్రశాంత్ రెడ్డి ఘన నివాళులు

-సభ్యులతో కలిసి అంతిమ యాత్రలో పాల్గొన్న ఎంపీ రవిచంద్ర



తరంగాలు ప్రతినిధి/కరీంనగర్:
ఎంపీ రవిచంద్ర సమీప బంధువు మాజీ మంత్రి గంగుల కమలాకర్ మాతృమూర్తి లక్ష్మీనర్సమ్మ మంగళవారం ఉదయం మృతి చెందారు.బుధవారం ఉదయం కరీంనగర్ మార్కేండయ నగర్ స్వర్గధామ్ హిందూ శ్మశాన వాటికలో జరిగిన ఆమె అంత్యక్రియలకు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గంగుల అనుచరులు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అంతకుముందు మాజీ మంత్రులు హరీష్ రావు, శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్ రెడ్డి,మాజీ ఎంపీ బీ.వినోద్ రావు,ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు తదితర ప్రముఖులు లక్ష్మీనర్సమ్మ భౌతికకాయంపై పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఎంపీ రవిచంద్ర, ఆయన అన్నలు వద్దిరాజు కిషన్, వద్దిరాజు దేవేందర్, తమ్ముళ్లు వద్దిరాజు వెంకటేశ్వర్లు, వద్దిరాజు మోహన్, వద్దిరాజు వెంకటేశ్వర్లు (పోలీస్), బావ శీలం సత్యనారాయణ, సమీప బంధువులు సుంకర బాలకిషన్, డాక్టర్ జే.ఏన్.వెంకట్ తదితరులు తమ కుటుంబ సభ్యులతో కలిసి దివంగత లక్ష్మీనర్సమ్మ భౌతికకాయంపై పూలుజల్లి నివాళులర్పించారు. అనంతరం ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అంతిమయాత్రలో పాల్గొని పాడే మోశారు. గంగుల నివాసం నుంచి లక్ష్మీనర్సమ్మ పార్థివదేహం ఊరేగింపు కోర్టు చౌరస్తా, సర్క్యూట్ హౌస్, గీతాభవన్ చౌరస్తా, వేములవాడ బైపాస్ రోడ్డు గుండా మార్కండేయ నగర్ హిందూ శ్మశాన వాటికకు చేరుకుంది. తల్లి లక్ష్మీనర్సమ్మ పార్థవదేహానికి ఆమె చిన్న కుమారుడు కమలాకర్ అంతిమ సంస్కారాలు జరిపారు.వద్దిరాజు వంశస్తులు, బంధుమిత్రులు వీ.ప్రకాష్, సర్ధార్ పుటం పురుషోత్తమ రావు, బొంతు రాంమోహన్, ఆకుల రజిత్, మంగళారపు లక్ష్మణ్, మాలి కరుణాకర్ తదితర ప్రముఖులు దివంగత లక్ష్మీనర్సమ్మ భౌతికకాయానికి నివాళులర్పించి ఆమె కుమారులు గంగుల సుధాకర్, వెంకన్న, కమలాకర్,వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# ఎయిడ్స్ నివారణపై విద్యార్థులకు అవగాహన సదస్సు

యువకులు హెచ్ఐవి,ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలని అలాగే తమ మిత్రులకు, కుంటుంబ సభ్యులకు హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కలిగించాలని టి.బి హాస్పిటల్ ఐసీటీసి కౌన్సిలర్ రాపర్తి సురేష్, ఆర్.డి.ఎం.ఎం స్వచ్చంద సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ ఈశ్వర్, సంపూర్ణ సురక్ష కేంద్రం (ఎస్ఎస్కే ) మేనేజర్ ఇక్బాల్ పాషా సూచించారు.బుధవారం హనుమకొండ, కాజిపేట,ఫాతిమా నగర్ లోని ఫాతిమా ఐ.టి.ఐ. కళాశాల యందు తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ, ఆర్.డి.ఎం.ఎం.సంస్థ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెస్సేర్ వసంత్ కుమార్ అధ్యక్షతన ఐ.ఈ.సి క్యాంపెయిన్ను, హెచ్.ఐ.వి,ఎయిడ్స్ మరియు సుఖవ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ నాలుగు మార్గాల ద్వారానే వస్తుంది. అవి 1) సురక్షితం కానీ లైంగిక సంబంధాల వల్ల 2) కలుషితమైన సూదులు ఇంజక్షన్ల ద్వారా 3) పరీక్షించని రక్త మార్పిడి వల్ల 4) హెచ్ఐవి తల్లి




నుండి పుట్టబోయే బిడ్డకి ఈ నాలుగు మార్గాల ద్వారానే వస్తుందన్నారు.హెచ్ఐవి కి ఉన్న అపోహలను గూర్చి హెచ్ఐవి పేషెంట్లు వారితో కలిసిమెలసి ఉన్న వారి దేశంలో మనం ధరించిన వారిని ముట్టుకున్న పట్టుకున్న రాదు.ఈ వ్యాధి అంటూ వ్యాధి కాదు అంటించుకునే వ్యాధి అని వివరించి చెప్పడం జరిగింది. హెచ్ఐవి ఎయిడ్స్ వ్యక్తుల పట్ల వివక్ష చూపకూడదని వారి పట్ల ప్రేమ,అబిమానాలు కలిగి ఉండాలని తెలియజేశారు.హెచ్ఐవి,ఎయిడ్స్ కి చికిత్స ఉన్నదని దీనిపై అనుమానాలు ఉంటే ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచిత పరీక్షలు చేయించుకోవచ్చు అని తెలిపారు. అలాగే హెచ్. ఐ. వి ఉన్న వ్యక్తులు ఎటువంటి బయం లేకుండా ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచిత మందులు తీసుకోవాలని తెలిపారు.హెచ్ఐవి పేషంట్లకి ఏ.ఆర్. టి. మందులు వాడి జీవితకాలం పెంపొందించ్చు అని తెల్పినారు. క్షయ వ్యాధి సంబంధం గూర్చి,సుఖ వ్యాధులు చికిత్స గురించి, కండోమ్ యొక్క ఉపయోగం గూర్చి తెలుపడం జరిగిందన్నారు.ఇంకా ఈ వ్యాధి గూర్చి తెలుసుకోవటానికి టోల్ ఫ్రీ నెంబర్ 1097 డయల్ చేసి తెల్సుకోవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో సంపూర్ణ సురక్ష కేంద్రం ఔట్రిచ్ వర్కర్, రాజేంద్ర ప్రసాద్, ఆర్.డి.ఎం.ఎం. స్వచ్చంద సంస్థ ఔట్రిచ్ వర్కర్ ఎస్.అక్షర, అరుణ,కలశాల సిబ్బంది, జె .బి డేవిడ్, ఎం. సోమయ్య, సూక్మల్,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## రామ్ రాజ్ కాటన్ వస్త్రాలయం నూతన బ్రాంచ్ ప్రారంభించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి





**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :** హనంకొండ చౌరస్తాలో రామ్ రాజ్ కాటన్ వస్త్రాలయం నూతన బ్రాంచ్ ని ఏర్పాటు చేశారు.బుధవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై రామ్ రాజ్ కాటన్ వస్త్రాలయాన్ని ప్రారంభించి,శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం భారీగా పట్టివేత...

### క్రిమినల్ కేసు నమోదు..



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** బుధవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బంగారిగడ్డలో పోలీసు పెట్రోలింగ్ వాహనం తన పర్యటనలో పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తుండగా గుర్తించింది. త్రిపురారం మండలం రూపుల తండాకు చెందిన పాతులోత్ బాలు తండ్రి రామకోటి అనే వ్యక్తి టీఎస్ 05 ఈఎస్ 8826 నెంబర్ గల మోటార్ సైకిల్ పై రెండు బస్తాల పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తుండగా, పోలీసులు అతనిని పట్టుకున్నారు. పోలీసుల విచారణలో, బాలు గత కొంత కాలంగా రామచంద్ర గూడెంలో ఒక గదిని కిరాయికి తీసుకొని, చుట్టుపక్కల ప్రాంతాలైన బంగారిగడ్డ, రామచంద్ర గూడెం, తాళ్లగడ్డలోని తెల్ల రేషన్ కార్డు దారుల నుండి తక్కువ ధరకు పిడిఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి, నిల్వ చేసి, ఆ బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు అక్రమంగా రవాణా చేస్తూ డబ్బులు సంపాదిస్తున్నాడని గుర్తించారు. సివిల్ సప్లై అధికారి నాయబ్ తాసిల్దార్ తన సిబ్బందితో వచ్చి పిడిఎస్ బియ్యంతో నిండిన 74 బస్తాలను ఒక్కొక్కటి 50 కేజీలుగా స్వాధీనపర్చుకున్నారు. బాలు పై మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో క్రిమినల్ కేసు నమోదు చేయబడింది. కేసు దర్యాప్తు కొనసాగుతుందని మిర్యాలగూడ టూ టౌన్ ఇన్స్పెక్టర్ నాగార్జున తెలిపారు.

## ఘనంగా కొండా జన్మదిన వేడుకలు,మెగా రక్తదాన శిబిరం



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి** 42వ డివిజన్ లో ఘనంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి జన్మదిన వేడుకలు అనంతరం రక్తదాన శిబిరంలో పాల్గొన్న డివిజన్ నాయకులు కార్యకర్తలు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు జన్మదినం సందర్భంగా బుధవారం రోజున 42వ డివిజన్ రంగశాయిపేటలోని బొడ్రాయి సెంటర్ లో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.ముందుగా కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్ధన్,మహిళా నాయకురాలు మంతెన సునీత, డివిజన్ అధ్యక్షులు ఎలుగు సాంబేషం,పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేకు కట్ చేసి, పండ్ల పంపిణీ చేసినారు.అనంతరం వరంగల్ హంటర్ రోడ్ అన్నపూర్ణేశ్వరి గార్డెన్స్ నందు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో 42 వడివిజన్ కు సంబంధించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని రక్తదానం చేసినారు.ఈ కార్యక్రమాలలో దామెరకొండ కరుణాకర్,బోలుగొడ్డు అనిల్,కర్ర కుమార్, సోమలక్ష్మి,మునుకుంట్ల విజయ, కందగట్ల హరిత,అంబటి రమ, పోశాల మల్లికార్జున్,అవునూరి కుమారస్వామి,ఎం డి బషీర్,కంచ సాంబయ్య,పూసల కిరణ్, విలాసాగరం శ్రీనివాస్,వనం వేణు, మునుకుంట్ల చంద్రమౌళి, కంచ మల్లయ్య, బండ్ల ప్రవీణ్,మజ్జిగ తిరుమల్,శంకేసి అనిల్,పాలకుర్తి సుమన్,జినుక రమేష్,పాకాల మనోహర్,వలుపదాసు కృష్ణ, దేవనూరి వెంకటేశ్వర్లు,ఆవునురి రవి,వడ్డే శిరీష్,జినుక కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరులో మాజీ ముఖ్యమంత్రి



**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో** మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైయస్ జగన్ గుంటూరు జిల్లాలో పర్యటించారు.పర్యటనలో భాగంగా గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో సహాన మృతదేహానికి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరామర్శించి ఓదార్చారు.

# నోముల రఘు రాజకీయ బ్లాక్ మెయిలర్

### -వైస్ ఛైర్మన్ తుమ్మల ప్రభాకర్

**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో ఎన్ టి ఆర్ జిల్లా :** కేవలం రాజకీయ గుర్తింపు కోసమే చౌక బారు తప్పుడు ఆరోపణలు.వ్యక్తిగత స్వలాభం కోసమే పిటిషన్లు, ఫిర్యాదులు అనేకమందితో విబేధాలు. ప్రచారం కోసమే సామినేని ఉదయభాను దాడి చేయించారనే ఆరోపణలపై ఖండన.జగ్గయ్యపేట పట్టణం, కోదాడ రోడ్డు,డి వి ఆర్ నగర్ నందు ఆకుల శ్రీకాంత్ (బాజీ) కార్యాలయంలో పట్టణ మున్సిపల్ వైస్ ఛైర్మన్ తుమ్మల ప్రభాకర్ రావు ,జనసేన నాయకులు ఆకుల శ్రీకాంత్(బాజీ),మైనారిటీ నాయకులు షేక్ సత్తార్,కాశీ కిశోర్,కాటగాని నరసింహారావు మున్సిపల్ కొ ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాబు మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో వారు, నిన్న నోముల రఘు అనే వ్యక్తి మీద ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను దాడి చేయించరాన్న ఆరోపణలను వారందరూ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా వైస్ ఛైర్మన్ తుమ్మల ప్రభాకరరావు మాట్లాడుతూ నోముల రఘు అనే వ్యక్తి ఎంతో మంది మీద పిటిషన్లు పెట్టి వారిని బ్లాక్ మెయిల్ చేయడమే అతని ప్రవృత్తి,గతంలో కూడా ఇలానే చాలా మంది వ్యక్తులను బిజేపి పార్టీలో ఉండి స్వంత పార్టీ వారిని సైతం బెదిరించాడని, ఈలాంటి వారిపై దాడి చేయవలసిన ఉదయభాను కానీ ఆయన అనుచరులకు గాని అవసరంలేదని, ఈలాంటి బ్లాక్ మెయిలర్ మీద ఎవరో వ్యక్తి గత గోడవలతో కానీ,నీ బ్లాక్ మెయిల్ బాధితులలో ఎవరైనా దాడి చేసి ఉండవచ్చు అని అనుమానం వ్యక్తం చేశారు.గతంలో మున్సిపల్ పరిధిలోని అనధికార లేఅవుట్ ల గురించి ఫిర్యాదు చేసి సంభందిత రియల్ ఎస్టేట్ వారిని బ్లాక్ మెయిల్ చేశారని గుర్తు చేశారు.అదే విధంగా నియోజకవర్గంలోని అక్రమ బియ్యం, ఇసుక



తరలింపులపై సామినేని ఉదయభాను నియోజకవర్గంలోని కొంత మందితో పై అధికారులకు ఫిర్యాదులు చేయించారని, సరిహద్దు గ్రామాలలో సి సి కెమెరాలతో పటిష్ట నిఘాతో చెక్ పోస్టులు ఏర్పాటు చేయంచాలని కోరారని అప్పటి నుండి నోముల రఘు ఇటువంటి బ్లాక్ మెయిల్ రాజకీయాలకు తెరలేపరని, వెనుక ఉండి నడిపే వారి రాజీకియానికి బలి కావొద్దని హితవు పలికారు.ఆకుల శ్రీకాంత్(బాజీ) మాట్లాడుతూ సామినేని ఉదయభాను మీద గత ఐదు ఏళ్లలో సోషల్ మీడియా వేదికగా తప్పుడు ఆరోపణలతో పోస్టులు పెట్టినప్పుడు నీ మీద దాడి జరగలేదు,జనసేన పార్టీ లో చేరుతున్నప్పటి నుండి నీతో పాటుగా ఎంతో మంది సోషల్ మీడియా లో ఉదయభాను వ్యతిరేకంగా పోస్టులు పెట్టినా,కేవలం మీ మీద చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని మీడియా ముఖంగా తెలియజేశారు.తప్పు,భౌతిక దాడులు చేయమని ఎవరినీ ప్రోత్సహించలేదని, అలాంటి వ్యక్తి జనసేన పార్టీ లో చేరి జిల్లా అధ్యక్షులుగా నియమితులైన తరవాత ఈలాంటి చౌక బారు రాజకీయాలు మానుకోవాలని విజ్ఞప్తి చేశారు.బిజేపి పార్టీ లో ఉంటూనే ఎటువంటి పొత్తు లేకపోయినా భార్యతో టిడిపి పార్టీ తరుపున కౌన్సిలర్ పోటీ చేయించావు, ఇక్కడే అర్ధం అవుతుంది తమరి వ్యక్తిత్వం ఎలాంటిదో అని,పార్టీతో సంబంధం లేదని చెప్తూనే,ఇప్పటికీ దేశంలోని అన్ని చోట్ల బిజేపి నాయకుడిని అని చెప్పుకు తిరుగుతున్నావని,చాలా కాలంగా ఎటువంటి సంపాదనా లేకపోయినా అద్దె ఇంట్లో ఉండి కుటుంబాన్ని ఎలా నడిపిస్తున్నావో ? కేవలం ఎదుటివారిని బ్లాక్ మెయిల్ చేసి అదే సంపాదనతో బ్రతుకుతున్నావని ?ప్రశ్నించారు.షేక్ సత్తార్ మాట్లాడుతూ సామినేని ఉదయభాను మీద చేస్తున్నఈ ఆరోపణలు దుర్భిద్ధితో కేవలం ఎవరో వ్యక్తి గత మెప్పుకోసమే చేస్తున్నావని ,నీ వెనుక ఎవరు ఉండి నడిపిస్తున్నారో నియోజకవర్గం ప్రజలకు మొత్తం తెలుసని. సామినేని ఉదయభాను వ్యాపారం ట్రాన్స్ పోర్ట్ గత ముప్పై ఏళ్ల బట్టి ఎంతో నిబద్ధతతో నడుపుతున్నారని, ఈ విషయం నియోజకవర్గం మొత్తం తెలుసు. నువ్వు ఇచ్చిన కంప్లయింట్ డిపార్ట్మెంట్ వారు చూసుకుంటారని.నీ మీద దాడి చేయిస్తే వారికి వచ్చే లాభం ఏమిటి ? నీ లాంటి బ్లాక్ మెయిల్ గాళ్ళు ఎంత మంది ఏమి చేసిన ఉదయభాను ఏమి చేయలేరని తెలిపారు.మిగతా నాయకులు మాట్లాడుతు రాజకీయ ఎదుగుదల కోసం ఇలాంటి చౌక బారు ఆరోపణలను మానుకోవాలని,సోషల్ మీడియా వేదికగా తమరు ఎన్ని తప్పుడు అసత్యాలు ప్రచారం చేసిన ప్రజలకు అన్ని తెలుసని,ఇప్పటికీ నోముల రఘు మీద చాలా సివిల్ కేసులు,ఫోర్జరీ కేసులు ఉన్నాయి,వారిని పార్టీ పేరు చెప్పుకొని వారిని బయటకు రానివ్వకుండా బెదిరిస్తున్నారని,ఎవరు అధికారంలో ఉంటే ఆ నాయకుల పేర్లు, సోషల్ మీడియాలో ఫోటోలు పెట్టి పబ్బం గడుపుకునే నీ మీద దాడి సామినేని ఉదయభాను దాడి చేయంచారనడం హాస్యాస్పదం అని తెలిపారు.ప్రస్తుతానికి చాలా మంది అధికార పార్టీ నాయకుల పేర్లు చెప్పుకుంటూ పబ్బం గడుపుకునే నువ్వు ఇలాంటి చౌక బారు ఆరోపణలు మనుకోపోతే తగిన బుద్ధి చెప్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

# ఫిర్యాదులపై తక్షణమే కేసులు నమోదు చేయండి

### -వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

**తరంగాలు ప్రతినిధి /పరకాల :** నేర ఆరోపణతో వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు తక్షణమే కేసు నమోదు చేయాల్సిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ ను బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆత్మకూరు పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు పరకాల ఏసీపీ కిశోర్,ఇన్స్ స్పెక్టర్ సంతోష్ మొక్కను అందజేసి స్వాగతం పలుకగా సాయుధ పోలీసులు గౌరవ వందనం చేశారు.అనంతరం సిబ్బందికి పోలీస్ శాఖ మంజూరు చేసిన కిట్ ఆర్టికల్స్ ను పోలీస్ కమిషనర్ పరిశీంచారు.ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ ముందుగా రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా పెండింగ్ కేసులు,నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు,కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను పోలీస్ కమిషనర్



స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ సంతోష్ ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలి .ఫిర్యాదు వచ్చిన వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గాటుగానే



పోలీసులు నీజాయితీతో పనిచేయాలని,పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్టలకు భంగం కలిగించే విధంగా వ్యవహారిస్తే చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ తెలిపారు.చివరగా పోలీస్ కమిషనర్ చేతులమీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో పండ్ల మొక్కను నాటారు.ఈ తనిఖీల్లో ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్,పరకాల ఏసీపీ కిషోర్ కుమార్,ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ సంతోష్, ఎస్.ఐ పరమేశ్వర్,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# విద్య రంగాన్ని విస్మరిస్తే ప్రభుత్వ పతనం తప్పదు





-ఏఐఎస్ఎఫ్ కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తత

-స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ విడుదలకై కదం తొక్కిన విద్యార్థి లోకం

-ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆర్ట్స్ సైన్స్ కాలేజీ నుండి హన్మకొండ జిల్లా కలెక్టరేట్ వరకు విద్యార్థుల భారీ ర్యాలీ హన్మకొండ కలెక్టరేట్ ముట్టడి,ధర్నా

-ఈనెల 27 లోపు నిధులు విడుదల చేయకపోతే చలో ఇంద్ర పార్క్ నిర్వహిస్తాం

-వేలాది మందితో హైదరాబాదును దిగ్బంధిస్తాం

-ఎ.ఐ.ఎస్.ఎఫ్. హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఊట్కూరి ప్రణీత్ గౌడ్ భాషా బోయిన సంతోష్

**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:**
రాష్ట్రవ్యాప్తంగా గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న 6,500 కోట్ల రూపాయల పెండింగ్స్ స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని,లేకపోతే రాష్ట్ర ప్రభుత్వ పతనం తప్పదని ఎ.ఐ.ఎస్.ఎఫ్. హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఊట్కూరి ప్రణీత్ గౌడ్,భాషా బోయిన సంతోష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



బుధవారం హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియం గ్రౌండ్ నుండి పెండింగ్ స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ 3000 మంది విద్యార్థులు భారీ ర్యాలీతో కదం తొక్కుతూ హన్మకొండ కలెక్టరేట్ ను ముట్టడించి,ధర్నా చేపట్టారు.అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఊట్కూరి ప్రణీత్ గౌడ్, బోయిన సంతోష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి సర్కార్ విద్యారంగ అభివృద్ధిని పూర్తిగా విస్మరించడం వలన వేలాది మంది పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం కావాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పై ఆధారపడి చదివే విద్యార్థుల పరిస్థితి కడు దయనీయంగా మారి ఉన్నత చదువులకు దూరం కావలసిన పరిస్థితి రాష్ట్ర విద్యార్థి లోకానికి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వానికి ఎస్సీ,ఎస్టీ,బీసీ, ముస్లిం మైనారిటీ విద్యార్థుల పట్ల విద్య రంగాభివృద్ధి పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే స్కాలర్షిప్,ఫీజు మెంబర్స్ మెంట్,హాస్టల్ విద్యార్థుల మిస్ కాస్మోటిక్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే నేటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూడా పడుతుందని,విద్యారంగం పై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి విడనాడాలని కోరారు. నిధులు ఇవ్వకుండా, ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఈ నెల 27లోపు నిధులు విడుదల చేయకపోతే చలో ఇందిరాపార్క్ నిర్వహిస్తామని, వేలాది మంది విద్యార్థులతో హైదరాబాద్ దిగ్భందిస్తామన్నారు. అదేవిధంగా వరంగల్ ఉమ్మడి జిల్లాలో ప్రజా ప్రతినిధుల ఇల్లు ముట్టడిస్తామని సంతోష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్,కుక్కల కుమార్, జక్కుల భాను ప్రసాద్, జిల్లా సమితి సభ్యులు శ్రీపతి వినయ్,కుంటి వేణు, శ్రీనివాస్, జిల్లా నాయకులు సురేష్, మనోజ్, సంపత్, అఖిల్, వినయ్,నరేష్, సాయి కాంత్,గణేష్,సాయి చంద్, చరణ్,బన్నీ, శ్రావణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈదలగూడ చౌరస్తాలో దెబ్బతిన్న రోడ్డు ట్రాఫిక్ అంతరాయం..

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**



మిర్యాలగూడ ఈదులగూడ చౌరస్తాలో రోడ్డు దెబ్బ తినడంతో ఈ ప్రాంతంలో వాహనాల రాకపోకలు కు అంతరాయం ఏర్పడుతుంది గత నెల రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతుంది. రోడ్డు దెబ్బతిన్న ప్రాంతాల్లో ఒక బోర్డు మాత్రమే పెట్టారు.రిపేర్లు మాత్రం చేపట్టడం లేదు. దీనికి తోడు నేషనల్ హైవే వాళ్ళు డ్రైనేజీ చేయడం వలన ట్రాఫిక్ సమస్యఅధికంగా ఉంది.ఈ ప్రాంతంలో ఇబ్బందికరంగా ఉన్నది అధికారులు స్పందించి సమ్యస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## మహాత్మాగాంధీ గ్లోబల్ పీస్ అవార్డు అందుకొన్న బండిరాజుల శంకర్



**తరంగాలు/ఆలేరు ఆర్సీ :**
“తెలంగాణ సిటిజెన్స్ కౌన్సిల్” హైదరాబాద్ వారు ప్రకటించిన “మహాత్మాగాంధీ గ్లోబల్ పీస్ అవార్డు 2024”ను యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన కవి, రచయిత,విద్యావేత్త శ్రీ రామకృష్ణ విద్యాలయం కరెస్పాండెంట్ మరియు ప్రిన్సిపల్ బండిరాజుల శంకర్ కు ప్రదానం చేశారు. హైదరాబాద్, బొగ్గుల కుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్తు ఆడిటోరియంలో జరిగిన మహాత్మాగాంధీ జయంతి ముగింపు ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న విధాన పరిషత్తు డిప్యూటి చైర్మన్ బండ ప్రకాశ్, గౌరవ అతిథులుగా పాల్గొన్న ఎం.ఎల్. సి. బొగ్గారపు దయానంద్, బిసి కమీషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్, హైకోర్టు రిటైర్డ్ జడ్జ్ జస్టిస్ బి. చంద్ర కుమార్, సుప్రీంకోర్టు న్యాయవాది డి.ఎల్. పాండు, సంస్థ అధ్యక్షులు డా. రాజ్ నారాయణ్, కార్యక్రమ సమన్వయకర్త డా. రవితేజ తదితరుల చేతుల మీదుగా అవార్డు అందచేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, అభిమానులు, రచయితలు, కవులు, కళాకారులు, రాజకీయ నాయకులు, విద్యార్థి సంఘ నాయకులు, జర్నలిస్టులు తదితరులు బండిరాజుల శంకర్ కు శుభాకాంక్షలు తెలుపుతూ మరెన్నో ఇలాంటి అవార్డులు పొందాలని కోరుకున్నారు.

## మృతుల కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన

-కన్నాయిగూడెం మండల కాంగ్రేస్ పార్టీ ఇంచార్జి జాడి రాంబాబు,కాంగ్రేస్ నాయకులు



**తరంగాలు /కన్నాయిగూడెం:**
మండలంలోని బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన జంబూల సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది.మంత్రి సీతక్క ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షులు పైడకుల అశోక్ సూచనలతో కన్నాయిగూడెం మండల కాంగ్రేస్ పార్టీ పిలుపు మేరకు కన్నాయిగూడెం మండల కాంగ్రేస్ పార్టీ ఇంచార్జి జాడి రాంబాబు మరియు మండల నాయకులు సమ్మక్క చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం బాధ్యత కుటుంబ సభ్యులను పరామర్శించి,నిత్యవసర సరుకులతో పాటు బియ్యం పంపిణీ చేశారు.బాధిత కుటుంబానికి కాంగ్రేస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని,సీతక్క సేవలు ఎప్పటికి ప్రజాసేవకే అంకితం అని తెలిపి వారి కుటుంబానికి పూర్తి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రేస్ నాయకులు, జిల్లా నాయకులు,యూత్ నాయకులు,గ్రామ కాంగ్రేస్ నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామ కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## నూతన ఎస్ ఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రేస్ నాయకులు.

**తరంగాలు ప్రతినిధి/చెన్నూర్**



భీమారం మండలం పోలీస్ స్టేషన్ లో సాధారణ బదిలీలో భాగంగా చెన్నూర్ టౌన్ నుండి భీమారం పోలీస్ స్టేషన్ కి బదిలీ పై వచ్చి నూతన బాధ్యత లు స్వీకరించిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కే.శ్వేత ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి హార్థిక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో, భీమారం మండలం కాంగ్రేస్ సీనియర్ నాయకులు మంతెన. సమ్మయ్య,జోడు.సంపత్, కొత్తపల్లి కాంగ్రేస్ నాయకులు మాజీ సర్పంచ్ గోదారి.తిరుపతి, దుర్గం.తిరుపతి,దుర్గం. స్వామి,యువనాయకులు లింగాల. మహేందర్, దుబ్బుల.తిరుపతి, సంజీవ్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## సత్యం గురుస్వామి సన్నిధానం నిర్మాణం కోసం20,000/-ల ఆర్థిక సహాయం అందించిన

-ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో సత్యం గురుస్వామి సన్నిధానం నిర్మాణంలో భాగంగా బుధవారం రోజు ఆలేరు కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ఎంఏ ఎజాజ్ చొరవతో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సత్యం గురుస్వామి సన్నిధానం నిర్మాణం కొరకు 20 వేల రూపాయల విలువ గల రేకులు మరియు పైపులు ఇప్పించడం జరిగింది. ఎమ్మెల్యేకి సత్యం గురుస్వామి సన్నిధానం స్వాములందరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని ఎంఏ ఎజాజ్ అన్నారు.

## మలేషియాకు మంత్రి తుమ్మల

-3 రోజులు పర్యటించనున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ...



**తరంగాలు/ పాలేరు ఆర్సీ:**
ఆయిల్ పామ్ సాగు విధానంపై మరింత అధ్యయనం కోసం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మలేషియా పర్యటనకు వెళ్లారు.ఆయిల్ ఫామ్స్ సాగు విధానం,నూనె గింజల ఉత్పత్తి తదితర అంశాలపై అధ్యయనం చేయటానికి మంగళవారం రాత్రి మలేషియాకు వెళ్లారు .మంత్రి తుమ్మల మూడు రోజుల పాటు అక్కడ పర్యటించనున్నారు. ఉద్యాన శాఖ ద్వారా రాష్ట్రంలో అమలు చేస్తున్న ఆయిల్పామ్ ప్రాజెక్టును మరింత విజయవంతం చేయటానికి తీసుకోవాల్సిన చర్యలపై ఆయన అధ్యయనం చేయనున్నారు.వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, ఉద్యానశాఖ కమిషనర్ యాస్మిన్ భాషా, అధికారులు సరోజిని, ఓఎస్టీ శ్రీధర్ లు మంత్రితో పాటు వెళ్లారు.

## సుబ్లేడు పెద్ద చెరువులో చేప పిల్లల విడుదల

**తరంగాలు/పాలేరు ఆర్సీ:**



ప్రభుత్వం నుండి వచ్చిన ఒక లక్ష ఇరవై వేల చేప పిల్లలను మండలంలోని సుబ్లేడు పెద్ద చెరువు లో సొసైటీ అధ్యక్షులు , కార్యదర్శి ,బిఆర్ఎస్ నాయకులు,మత్స్య శాఖ సంఘ సభ్యులు,గ్రామ పెద్దలు అందరూ కలసి చెరువులో చేప పిల్లలను బుధవారం విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు వనవాసం వెంకటరెడ్డి,పోలేపొంగు రామచంద్రు,బండారు ఉపేందర్,సొసైటీ అధ్యక్షులు ఈడబోయిన వీరన్న, కార్యదర్శి జల్లి సత్యం,కీసర శ్రీను,జల్లి మాల్సూర్,తోట వెంకన్న,కంచెం కోటయ్య,ఈర్ల రఘు,కంచేం వేణు,కాళ్ళ లింగయ్య,తోట వీరన్న,కంచెం మొగిలి,బట్టి,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

-కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తాంబూరి దయాకర్ రెడ్డి



**తరంగాలు/పాలేరు ఆర్సీ:**
పత్తి కొనుగోలు కేంద్రంలోనే రైతులు పత్తిని విక్రయించి,మద్దతు ధర పొందాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు.బుధవారం ముదిగొండ మండలంలోని లక్ష్మీపురంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ప్రారంభించారు.ఈ అవకాశాన్ని రైతు సోదరులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,దేవరపల్లి అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.